TITLE CODE: APTEL16281

తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్

People's Motivation

ఆంధ్రప్రదేశ్ / తెలంగాణ

సంపుటి : 01 | సంచిక : 198 | ఎడిటర్ : ఎం. రమేష్ | బుధవారం, జూన్ 19, 2024 | పేజీలు : 08 | వెల రూ. 5.00/-

# 21 నుంచి అసెంబ్లీ సమావేశాలు




## తొలిరోజు శాసనసభ్యుల ప్రమాణం


## 22న స్పీకర్ ఎంపిక ఉండే ఛాన్స్

అమరావతి,జూన్18(పీపుల్స్ మోటివేషన్): ఆంధ్రప్రదేశ్ శాసన సభా సమావేశాలు ఈనెల 21, 22 తేదీల్లో జరుగనున్నాయని సంబంధిత అధికారులు వెల్లడించారు. ఈ నెల 24 నుంచి జరుగుతాయని ప్రకటించి నప్పటికీని సమావేశాల తేదీని ముందుకు జరిపారు. సమావేశాల మొదటి రోజు కొత్తగా ఎన్నికైన 175 మంది ఎమ్మెల్యేలు ప్రమాణ స్వీకారం, మరుసటి రోజు శాసనసభ స్పీకర్, డిప్యూటీ స్పీకర్ ఎన్నిక జరుగనుందని తెలిపారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ రెండోసారి పగ్గాలు చేపట్టిన విషయం తెలిసిందే. రాష్ట్ర విభజన అనంతరం 2014లో టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి పోటీ చేసి మొదటి సారి అధికారంలో రాగా 2019లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ ఒంటిరిగా పోటీచేసి ఓడిపోయింది. వైఎస్ జగన్ నేతృత్వంలో వైసీపీ ప్రభుత్వం 175కు 151 స్థానాలు కైవసం చేసుకుని రాష్ట్ర అసెంబ్లీలో అడుగుపెట్టింది. టీడీపీ 23 స్థానాలతో, జనసేన ఒక స్థానంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఇక ఇటీవల జరిగిన ఎన్నికల్లో కూటమి రెండో సారి పోటీ చేసి అనూహ్య ఫలితాలను సాధించింది. 164 స్థానాల్లో కూటమి గెలుపొందగా వైసీపీ 11 స్థానాలకు మాత్రమే పరిమితమై ప్రతిపక్ష హోదాను కోల్పోయింది.



## సచివాలయంలో డిప్యూటీ సీఎం సందడి

- పవన్ కళ్యాణ్‌ను సాదరంగా ఆహ్వానించిన సీఎం చంద్రబాబు
- ఏకాంతంగా పలు అంశాలపై చర్చ
- తన కార్యాలయ సిబ్బందితో పరిచయం
- క్యాంప్ కార్యాలయం పరిశీలించిన పీకే



**అమరావతి,జూన్18(పీపుల్స్ మోటివేషన్):**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కల్యాణ్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ భేటీకి సచివాలయం వేదిక అయ్యింది. బుధవారం నాడు డిప్యూటీ సీఎంగా, మంత్రిగా బాధ్యతలు స్వీకరించనున్న నేపథ్యంలో ఇవాళ సెక్రటేరియట్‌కు వెళ్లి చాంబర్‌ను.. (మిగతా 2వ పేజీలో..)

## హ్యాట్రిక్ విజయంతో మరోమారు ప్రధానిని చేశారు

- మీ ఆశలను వమ్ము చేయకుండా పనిచేస్తా
- గంగామాత దత్తతతీసుకోవడంతో మీలో ఒకడినయ్యా
- వారణాసిలో పర్యటించిన ప్రధాని మోడీ
- పిఎం కిసాన్ సమ్మాన్ నిధులు విడుదల
- 20వేల కోట్లు విడుదల చేసిన ప్రధాని మోడీ

7




## కించిత్ తప్పు జరిగినా చర్యలు తీసుకోవాలి

- విద్యార్థుల ఆందోళనలపై స్పందించాలి
- తప్పు జరిగితే చర్యలకు వెనకాడరాదు
- జాతీయ పరీక్ష మండలిపై సుప్రీం ఆగ్రహం

2



## సిఎంతో కుష్‌మన్ అండ్ వేక్ ఫీల్డ్ సంస్థ సిఇవో భేటీ



**హైదరాబాద్,జూన్18(పీపుల్స్ మోటివేషన్):**

సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డితో కుష్‌మన్ అండ్ వేక్ ఫీల్డ్ సంస్థ ఆసియా పసిఫిక్ సీఈవో మ్యాథ్యూ భౌ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పెట్టుబడులు, అవకాశాలపై చర్చించినట్లు సమాచారం,. తెలంగాణ ప్రభుత్వం పరిశ్రమల ప్రోత్సాహానికి పెద్దపీట వేస్తున్నదని చెప్పారు. ఈ భేటీలో మంత్రి శ్రీధర్ బాబు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## నీట్ ఆందోళనలపై ప్రధాని మౌనం

**మండిపడ్డ కాంగ్రెస్ ఎంపి రాహుల్**

**న్యూఢిల్లీ,జూన్18(పీపుల్స్ మోటివేషన్):**

దేశవ్యాప్తంగా నీట్ పరీక్షపై విద్యార్థులు, విపక్షాలు ధర్నాలు చేస్తున్నా ప్రధాని ఎందుకు స్పందించట్లేదని కాంగ్రెస్ ఎంపి రాహుల్ ప్రశ్నించారు. నీట్ పరీక్ష విషయంలో మౌనం వహిస్తున్న ప్రధానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ తమ గళాన్ని వినిపిస్తుందన్నారు.ఈ మేరకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రధాని నరేంద్ర మోదీపై మంగళవారం విమర్శలు గుప్పించారు. పరీక్ష పేపర్ లీక్ (లకు వ్యతిరేకంగా బలమైన విధానాల రూపకల్పనకు పార్లమెంటు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. భాజపా? ఆ కూటమి పాలిత రాష్ట్రాలైన బిహార్, గుజరాత్, హరియాణాల్లో జరిగిన అరెస్టులు పరీక్షలో అవినీతి జరిగిందని రుజువు చేస్తున్నాయని చెప్పారు. నీట్ పరీక్షలో 24లక్షల మందికి పైగా విద్యార్థుల భవిష్యత్తు తారుమారు అయినా మోదీ ఏమీ పట్టనట్లుగా ఎప్పటిలాగే మౌనం వహిస్తున్నారని.. (మిగతా 2వ పేజీలో..)



తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

## అంగన్‌వాడీలకు జీతాలు అందడం లేదు

- బీఆర్ఎస్ నాయకుడు దేవీ ప్రసాద్

హైదరాబాద్,జూన్18(పీపుల్స్ మోటివేషన్):

కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉద్యోగుల పరిస్థితి దయనీయంగా మారిందని బీఆర్ఎస్ నాయకుడు దేవీ ప్రసాద్ పేర్కొన్నారు. అంగన్‌వాడీలకు ఏ ఒక్కరికీ కూడా ఇవాళ్టి వరకు జీతాలు అందలేదు. కిందిస్థాయి ఉద్యోగులకు జీతాలు అందేలా పని చేయాలని మంత్రి శ్రీధర్ బాబుకు సూచిస్తున్నాం అని దేవీ ప్రసాద్ అన్నారు. తెలంగాణ భవన్‌లో దేవీ ప్రసాద్ మీడియాతో మాట్లాడారు. ఒకటో తారీఖునే జీతాలు వేస్తున్నాం అన్నారు, మీరు జీతాలు వేశాక కూడా ఆశ వర్కర్లు, అంగన్వాడిలు రోడ్ల పైకి వచ్చి ధర్నాలు చేస్తున్నారా? రూ. 1500 నుంచి 9,750కు, రూ. 4000 నుంచి రూ. 13,850 వరకు ఆశా వర్కర్లకు, అంగన్‌వాడీలకు జీతాలు పెంచాం.. మీరు కూడా పెంచుతామని చెప్పారు. పెంచండి. మీరు జీతాలు పెంచినా కూడా ఆశాలు రోడ్లపై ధర్నాలు చేస్తున్నారా..? అంగన్‌వాడీలకు జీతాలు ఒకటో తారీఖున ఇస్తే.. వారు బురద జల్లుతున్నారా..? వీటిపై వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతిపక్షంలో బాధ్యతయుతంగా ఉండి వ్యవహరిస్తున్నారు. అనేక సమస్యల పరిష్కారానికి పోరాటం చేస్తున్నాం. పదేండ్లలో బీఆర్ఎస్ నాయకులు అందుబాటులో లేరు అని తప్పుడు ప్రచారం చేశారు, ఇప్పుడు మా పార్టీ వాళ్ళు గత పది రోజుల నుంచి చీఫ్ సెక్రటరీ అపాయింట్‌మెంట్ కోసం అడిగితే ఆమె కార్యాలయం నుంచి స్పందన లేదు.. ఇదేమీ పాలన.. ఇదేనా ప్రజా పాలన అనేది అర్థం కావడం లేదు. అధికారి అపాయింట్‌మెంట్ ఇవ్వని పరిస్థితి ఎందుకు వస్తుంది. సీఎం రేవంత్ పర్మిషన్ తీసుకోవాల్నా..? ఒక అధికారే బీఆర్ఎస్ నాయకులకు అపాయింట్‌మెంట్ ఇవ్వలేని పరిస్థితి ఎందుకు వచ్చింది? ఇలా ఉంటె సామాన్యులు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు ఎలా కలుస్తారు? అని దేవీ ప్రసాద్ నిలదీశారు.

## కించిత్ తప్పు జరిగినా చర్యలు తీసుకోవాలి

- విద్యార్థుల ఆందోళనలపై స్పందించాలి
- తప్ప జరిగితే చర్యలకు వెనకాడరాదు
- జాతీయ పరీక్ష మండలిపై సుప్రీం ఆగ్రహం

న్యూఢిల్లీ,జూన్18(పీపుల్స్ మోటివేషన్) :

వైద్యవిద్యా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన నీట్ పరీక్షలో పేపర్ లీకేజీ, అవకతవకలు జరిగాయంటూ వస్తోన్న వార్తలతో దేశవ్యాప్తంగా ఆందోళన వ్యక్తమవుతున్నాయి. ఈక్రమంలో వీటిని నిర్వహిస్తోన్న జాతీయ పరీక్ష మండలిపై భారత సర్వోన్నత న్యాయస్థానం తీవ్రంగా మండిపడింది. ఎక్కడైనా 0.001 శాతం నిర్లక్ష్యం ఉన్నా.. దాన్ని సకాలంలో పరిష్కరించాలని స్పష్టం చేసింది. పరీక్ష నిర్వహిస్తున్న సంస్థగా.. న్యాయంగా వ్యవహరించాలి. ఏదైనా తప్పిదం జరిగితే.. తప్పు జరిగిందని అంగీకరించాలి. ఈ చర్యలు తీసుకోనున్నాం అని వివరించాలి. కనీసం అదైనా మీ పనితీరుపై విశ్వాసం కలిగిస్తుందని ఎన్టీఏకు సుప్రీం ధర్మాసనం పేర్కొంది. దేశంలోనే అత్యంత కఠినమైన పరీక్షకు సిద్ధమయ్యేందుకు విద్యార్థులు పడే శ్రమను మరిచిపోకూడదని తెలిపింది. వ్యవస్థను మోసం చేసే వ్యక్తి వైద్యుడైతే.. సమాజానికి ఎంత హానికరమో ఆలోచించాలని వ్యాఖ్యానించింది. ఈ ఏడాది మే నెలలో నిర్వహించిన నీట్ పరీక్షను రద్దు చేయాలని దాఖలైన పిటిషన్‌పై జస్టిస్ విక్రమనాథ్, జస్టిస్ ఎస్‌వీఎన్ భట్టీలతో కూడిన వెకేషన్ బెంచ్ మంగళవారం విచారణ జరిపింది. ఎన్టీఏ నుంచి సకాలంలో చర్యలు ఆశిస్తున్నామన్న ధర్మాసనం.. తదుపరి విచారణను జులై 8న చేపడతామని తెలిపింది. అంతకుముందు ఇదే అంశంపై విచారణ జరిపిన సుప్రీం ధర్మాసనం.. నీట్-యూజీ (2024) పరీక్ష పవిత్రతకు విఘాతం కలిగిందని వ్యాఖ్యానించింది. దీనికి సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఎన్‌టీఏపైనే ఉందని తెలిపింది. ప్రశ్నపత్రం లీకేజీ, ఇతరత్రా అక్రమాలు జరిగినందున ఈ పరీక్షను రద్దు చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్లకు సమాధానం ఇవ్వాలని కేంద్రం, ఎన్‌టీఏలను ఆదేశించింది. అయితే, ఎంబీబీఎస్, బీడీఎస్, ఇతర కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే కౌన్సెలింగ్ ప్రక్రియను నిలిపివేసేందుకు మాత్రం నిరాకరించిన సంగతి తెలిసిందే.

## ఛత్తీస్‌ఘడ్ విద్యుత్ ఒప్పందంతో 2,600 కోట్ల నష్టం

- విద్యుత్ శాఖ మాజీ అధికారి రఘు వెల్లడి
- జస్టిస్ నర్సింహారెడ్డి కమిషన్‌కు పవర్ పాయింట్ ప్రజంటేషన్

హైదరాబాద్,జూన్18(పీపుల్స్ మోటివేషన్):

చత్తీస్‌గఢ్‌తో విద్యుత్ ఒప్పందాల వల్ల 2,600 కోట్ల రూపాయల నష్టం జరిగిందని విద్యుత్ శాఖ మాజీ అధికారి రఘు తెలిపారు. మంగళవారం జస్టిస్ నర్సింహారెడ్డి కమిషన్ ఎదుట పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చినట్టు చెప్పారు. భద్రాద్రి, యాదాద్రి విద్యుత్ కేంద్రాలపై తమ వద్ద ఉన్న సమచారాన్ని కూడా అందించామని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఛత్తీస్‌గఢ్‌తో తొలుత వెయ్యి మెగావాట్ల సరఫరాకు ఒప్పందం జరిగితే అది సప్లయ్ కాలేదని, తర్వాత తెలుసుకొని మరో వెయ్యి మెగావాట్లకు ఒప్పందం చేసుకున్నారని చెప్పారు. తరువాత తెలుసుకొని రద్దు చేసుకోవాలని ప్రయత్నిస్తే కుదరలేదన్నారు. చత్తస్ గఢ్ ఒప్పందం రెగ్యులేటరీ కమిషన్ ఒప్పదం పొందలేదని చెప్పారు. ఇరు రాష్ట్రాల డిస్కంలు మాత్రమే ఎంవోయూ చేసుకున్నాయని చెప్పారు. బీహెచ్‌ఈఎల్ కాంపిటేటివ్ బిడ్డింగ్ లో 2013-2014 88శాతం ఉంటే తర్వాత జీరోకు పడిపోయిందని చెప్పారు. మూడేళ్లలో పూర్తి కావాల్సిన యాదాద్రి ప్లాంట్ తొమ్మిదేండ్లయినా పూర్తి కాలేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై బీహెచ్‌ఈఎల్ సబ్ క్రిటికల్ టెక్నాలజీని రుద్దిందని చెప్పారు. భద్రాద్రి పవర్ ప్లాంట్ కోసం వాడిన యంత్రాలు సరైనవి కావదని అన్నారు. గోదావరిలో ఫ్లడ్ ఎక్కువైతే పవర్ ఎ÷-లాంట్ పై ప్రభావం పడుతుందని చెప్పారు. సాంకేతిక పరమైన అంశాలను పరిగణనలోకి తీసుకోకుండా భద్రాద్రి పవర్ ఎ÷-లాంట్ నిర్మాణం చేపట్టారని ఆరోపించారు.

# సచివాలయంలో డిప్యూటీ సీఎం సందడి





(మొదటి పేజీ తరువాయి)

చూడటం, సంబంధిత శాఖ ఉన్నతాధికారులను పవన్ పరిచయం చేసుకున్నారు. సుమారు గంటన్నరపాటు సెక్రటేరియట్‌లో గడిపిన సేనాని.. రెండో బ్లాక్‌లో ఉన్న తన చాంబర్‌ను నిశితంగా పరిశీలించారు. అనంతరం మొదటి బ్లాక్‌కు వెళ్లిన పవన్.. సీఎం చంద్రబాబుతో భేటీ అయ్యారు. డిప్యూటీ సీఎంకు సాదర స్వాగతం పలికిన సీఎం, ఆలింగనం చేసుకున్నారు. అనంతరం పేషీలో కూర్చోని సరదాగా ముచ్చటించారు. ఈ సందర్భంగా పలు కీలక విషయాలు చర్చకు వచ్చినట్లుగా తెలుస్తోంది. భేటీ కావడానికి వచ్చిన పవన్‌కు సీటులో నుంచి లేచి ఎదురెళ్లి మరీ.. ఆలింగనం చేసుకున్న సీఎం స్వాగతం పలికారు. ఈ సందర్భంగా.. సీఎం చాంబర్‌లో ఉన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అధికారిక చిహ్నం చూపించిన పవన్.. 'మీరు ఆ గుర్తుకు హుందాతనం తెచ్చారు సార్' అని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలకు చంద్రబాబు స్పందిస్తూ 'ధన్యవాదాలు పవన్' అని అన్నారు. ప్రభుత్వ ఏర్పాటు తర్వాత తొలిభేటీ కావడంతో ఈ సందర్భంగా పలు అంశాలపై ఇరువురి మధ్య చర్చ జరిగింది. రేపు బాధ్యతలు తీసుకోనున్న విషయంపై కూడా చర్చకు వచ్చినట్లు తెలిసింది. ఈ భేటీలో పవన్‌తో పాటు మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్ కూడా ఉన్నారు. సచివాలయంలోకి మునుపెన్నడూ రాని పవన్ కల్యాణ్.. కూటమి ప్రభుత్వం ఏర్పడటం, డిప్యూటీ సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత తొలిసారి అడుగుపెట్టారు. ఈ సందర్భంగా సచివాలయం వెళ్లే దారులు మొదలుకుని లోపలికి అడుగుపెట్టేంతవరకూ అడగడుగునా ఘన స్వాగతం పలికారు. పవన్‌కు అమరావతి రైతులు, మహిళలు అపూర్వ స్వాగతం పలికారు. దారి పొడవునా పూలాభిషేకంతో ఆహ్వానించారు. మందడంలో చెక్కతో చేసిన నాగలిని పవన్‌కు కానుకగా రైతులు చేశారు. అనంతరం సచివాలయంకు వెళ్లిన పవన్‌కు అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన డిప్యూటీ సీఎం.. సచివాలయంలో సెకండ్ బ్లాక్‌కు వెళ్లి తన చాంబర్‌ను పరిశీలించారు. తొలుత అధికారులను పరిచయం చేసుకున్న పవన్.. ఆ తర్వాత మంత్రులు నాదెండ్ల, కందుల దుర్గేష్‌తో భేటీ అయ్యారు. అనంతరం ఈ ముగ్గురూ కలిసి సీఎం చంద్రబాబు చాంబర్‌కు వెళ్లి సమావేశమయ్యారు. మరోవైపు డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ కోసం విజయవాడలో క్యాంపు కార్యాలయం సిద్ధమవుతోంది. మంగళవారం ఆయన పరిశీలించి అంగీకారం తెలిపారు. ఉదయం గన్నవరం ఎయిర్‌పోర్టుకు చేరుకున్న ఆయన.. నేరుగా విజయవాడలోని జలవనరులశాఖ అతిథిగృహం వద్దకు వెళ్లారు. డిప్యూటీ సీఎంకు ఉన్నతాధికారులు స్వాగతం పలికారు. ఆ తర్వాత పోలీసు సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఆర్ట్ డైరెక్టర్ ఆనంద్‌సాయితో కలిసి ఆ భవనాన్ని పవన్ పరిశీలించారు. పైఅంతస్తులో నివాసం.. కింది అంతస్తులో కార్యాలయం ఏర్పాటుచేయాలని నిర్ణయించారు. పక్కనే సమావేశమందిరం అందుబాటులో ఉండటంతో ఈ భవనంలో ఉండేందుకు పవన్ అంగీకరించినట్లు సమాచారం. అధికారులకు ఆయన కొన్ని మార్పులు సూచించారు. అనంతరం జనసేన పార్టీ కార్యాలయానికి బయల్దేరి వెళ్లారు.

## యాదాద్రిలో గిరి ప్రదక్షిణం

విప్ బీర్ల అయిలయ్య సమక్షంలో భక్తుల ప్రదక్షిణం

యాదగిరిగుట్ట,జూన్18(పీపుల్స్ మోటివేషన్):

పంచనారసింహ క్షేత్రంమైన యాదగిరి గుట్టలో మంగళవారం సామూహిక గిరి ప్రదక్షిణం ప్రారంభమైంది. అరుణాచలం, సింహాచలం తరహాలో ఇక్కడ ఇకపై సామూహిక గిరి ప్రదక్షిణను నిర్వహించనున్నారు. స్వామివారి జన్మనక్షత్రమైన స్వాతి నక్షత్రం రోజున చేపట్టిన ఈ సామూహిక గిరిప్రదక్షిణలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యతో పాటు దాదాపుగా 5 వేల మంది భక్తులు గిరిప్రదక్షిణలో పాల్గొన్నారు. అనంతరం కాలినడకన కొండపైకి చేరుకుని గర్భగుడిలో స్వయంభూ నారసింహుడిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. గిరిప్రదక్షిణ చేసిన భక్తులకు ఆలయ ఆఫీసర్లు స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించారు. ఉదయం 5:45 గంటలకు వైకుంఠ ద్వారం వద్ద ఆలయ ఈవో భాస్కర్ రావుతో కలిసి ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రత్యేక పూజలు చేసి సామూహిక గిరిప్రదక్షిణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. భక్తులతో కలిసి కొండ చుట్టూ దాదాపుగా రెండున్నర కిలోమీటర్లు గిరిప్రదక్షిణ చేసి తిరిగి ˇరింటెండెంట్లు, అన్ని విభాగాల ఆలయ ఆఫీసర్లు, సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, స్థానిక భక్తులతో పాటు ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు కూడా పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. కాగా సామూహిక గిరిప్రదక్షిణ కోసం.. భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ట్రాక్ ఏర్పాటు చేసి లైటింగ్ సదుపాయం కల్పించారు. గిరిప్రదక్షిణ మార్గానికి మరమ్మత్తులు చేసి భక్తులు ఈజీగా నడిచే విధంగా గిరిప్రదక్షిణ మార్గాన్ని రెడీ చేశారు.

## శంషాబాద్ విమానాశ్రయానికి బాంబు బెదిరింపు

తనిఖీలు చేపట్టిన భద్రతా సిబ్బంది



హైదరాబాద్,జూన్18(పీపుల్స్ మోటివేషన్):

శంషాబాద్ విమానాశ్రయానికి బాంబు బెదిరింపులు వచ్చాయి. గుర్తుతెలియని అగంతకుడు ఎయిర్ పోర్ట్ మెయిల్‌కు బాంబు ఉందని లేఖ పంపాడు. అప్రమత్తమైన సీఐఎస్ఎఫ్ సిబ్బంది క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. దీంతో ప్రయాణికులు భయభ్రాంతులకు గురయ్యారు. ఎయిర్ పోర్ట్ అధికారి ఒకరు మాట్లాడుతూ.. 'శంషాబాద్ విమానాశ్రయానికి బాంబు బెదిరింపు వచ్చింది. ఇంటెలిజెన్స్ అధికారులకు ఓ అగంతకుడు బాంబు పెట్టామంటూ మెయిల్ చేశాడు. అది చూసిన అధికారులు భద్రతా సిబ్బందిని అప్రమత్తం చేశారు. క్షుణ్ణంగా తనిఖీలు చేసిన సిబ్బంది అది ఆగతాయి పనిగా తేల్చారు. నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టాం' అని తెలిపారు. ఒక్కసారిగా సిబ్బంది తనిఖీలు చేయడంతో ప్రయాణికులు హడలిపోయారు.

## నీట్ ఆందోళనలపై ప్రధాని మౌనం

(మొదటి పేజీ తరువాయి)

ఆగ్రహం వ్యక్తం చేశారు. భాజపా పాలిత రాష్ట్రాలు పేపర్ లీక్‌కు కేంద్రంగా మారాయని మండిపడ్డారు. కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో పేపర్ లీకేజీలు కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చిందన్న అంశాన్ని గుర్తు చేశారు. 2024 నీట్ పరీక్ష నిర్వహణలో ఎవరైనా 0.001 శాతం నిర్లక్ష్యం వహించినా క్షుణ్ణంగా పరిష్కరించాలని సుప్రీంకోర్టు మంగళవారం ఆదేశించింది. ఎన్‌టీఏ(ఔ÷ం) ఆల్ ఇండియా ప్రీ-మెడికల్ ప్రవేశ పరీక్షను నిర్వహిస్తుంది. మే 5న జరిగిన పరీక్షలో విద్యార్థులకు ఇచ్చిన గ్రేస్ మార్కులతో సహా ఫిర్యాదుదారులు లేవనెత్తిన రెండు వేర్వేరు పిటిషన్లను ధర్మాసనం విచారించింది.

## కెసిఆర్, రేవంత్, బండిలపై పెండింగ్ కేసులు

- ఉపసంహరించుకోవాలన్న ఫోరమ్ ఫర్ గుడ్ గవర్నెన్స్

హైదరాబాద్,జూన్18(పీపుల్స్ మోటివేషన్):

బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, కేంద్ర మంత్రి బండి సంజయ్ లపై నమోదు చేసిన కేసులను ఉపసంహరించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి వినతి వచ్చింది. కేసీఆర్, బండి సంజయ్‌లతో పాటు రేవంత్ రెడ్డిపై సైతం నమోదైన చిన్న చిన్న కేసులను ఉపసంహరించుకోవాలని ఫోరమ్ ఫర్ గుడ్ గవర్నెన్స్ తెలంగాణ సీఎంకు లేఖ రాసింది. వీటిలో 2011 మిలియన్ మార్చిలో బీఆర్ఎస్ అధినేతపై నమోదైన కేసు ఉంది. 2009లో ఆయన చేసిన ఆమరణ నిరాహార దీక్ష సమయంలో కేసీఆర్ పై పోలీసులు నమోదు చేసిన కేసు ఇంకా పెండింగ్ లో ఉందని లేఖలో ఫోరమ్ ఫర్ గుడ్ గవర్నెన్స్ తెలిపింది. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌పై యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలోకి ప్రవేశించడంపై ఓ కేసు నమోదైంది. దాంతో పాటు బండి సంజయ్ పై నమోదైన మొత్తం 42 కేసులు కొట్టివేయాలని రిక్వెస్ట్ చేశారు. పోలీసులు రాష్ట్ర ప్రభుత్వానికి సహకరిస్తు న్నారంటూ చేసిన కీలక ఆరోపణలపై రేవంత్ రెడ్డిపై గతంలో కేసు నమోదైంది. దాంతో పాటు కరోనా వ్యాప్తి సమయంలో కోవిడ్ ప్రోటోకాల్ ఉల్లంఘించినందుకు బండి సంజయ్ తో పాటు, రేవంత్ రెడ్డిపై నమోదైన కేసులు ఇంకా పెండింగ్ లోనే ఉన్నాయి.

## టీజీ పీజీఈసెట్ ఫలితాలు విడుదల

**హైదరాబాద్,జూన్18(పీపుల్స్ మోటివేషన్):** తెలంగాణలో పీజీ కోర్సులకు సంబంధించి నిర్వహించిన టీజీ పీజీఈసెట్ ప్రవేశ పరీక్ష ఫలితాలు మంగళవారం విడుదలయ్యాయి. జేఎన్టీయు లో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, ఛైర్మన్ లింబాద్రి తదితరులు పీజీఈసెట్ ఫలితాలను విడుదల చేశారు. కాగా జూన్ 10 నుంచి 13వ తేదీ వరకు పీజీఈసెట్ పరీక్షలను నిర్వహించారు. పరీక్ష నిర్వహించిన 4 రోజుల్లోనే ఫలితాలు విడుదల చేయడం విశేషం. ఈ ప్రవేశ పరీక్షకు తెలంగాణ వ్యాప్తంగా 20,626 మంది విద్యార్థులు హాజరయ్యారు.

తెలుగు దినపత్రిక
# పీపుల్స్ మోటివేషన్
People's Motivation
బుధవారం | జూన్ | 19 | 2024


# ఆ పెట్రోల్ బంక్ యజమానిపై చర్యలు తీసుకోవాలి



**నందికొట్కూరు, జూన్ 18 (పీపుల్స్ మోటివేషన్):-**

నందికొట్కూరు పట్టణంలో పెట్రోల్ కొలతలపై రీడింగ్ మోసం చేస్తున్న ఓ పెట్రోల్ బంక్ యజమానిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సిపిఐ అనుబంధ ఏపీ రైతు సంఘం జిల్లా నాయకుడు పిక్కిలి వెంకటేశ్వర్లు సిపిఐ టౌన్ కార్యదర్శి శ్రీనివాసులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంగళవారం ఉదయం తొమ్మిది గంటలకు పట్టణంలో ఒక బైక్ కస్టమర్ 180 రూపాయలు ఇస్తే కేవలం 120 రూపాయల పెట్రోల్ కొట్టి పంపించారని తిరిగి కస్టమర్ తక్కువగా ఉందని పెట్రోల్ పంపు దగ్గరికి వచ్చి గొడవ పెట్టుకుంటే మళ్లీ 80 రూపాయల పెట్రోల్ పోశారని వారన్నారు. ఈ విషయాన్ని పెట్రోల్ బంక్ మేనేజర్ దృష్టికి తీసుకువెళ్లిన ఎలాంటి స్పందన లేకపోవడంతో అక్కడ ఉన్న వాహనదారులు ప్రజాసంఘాలు పెట్రోల్ బంకును బంద్ చేయగా వెంటనే పోలీసులు జోక్యం చేసుకోవడంతో సమస్య పరిష్కారమైందన్నారు. ఈ విధంగా పెట్రోల్ రీడింగ్ వల్ల ప్రజలు మోసపోతున్నారని ఇటువంటి మోసాలతో ప్రజల జేబులకు కన్నం పడుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి సమస్యలు పునరావృతం కాకుండా ఈ విధంగా మోసాలు చేస్తున్న పెట్రోల్ బంక్ యాజమాన్యాలపై అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాటేపోగు సోమన్న, రమణ, మధు, భాస్కర్ గౌడ్, ఉపేంద్ర ,రియాజ్, షేక్ అబ్దుల్ తదితరులు ఉన్నారు.

# అంగరంగ వైభవంగా హాజరత్ ఫక్కు మియా వలి స్వాముల ఉరుసు ఉత్సవాలు





**పత్తికొండ, జూన్ 18 (పీపుల్స్ మోటివేషన్):-**



పతికొండ పట్టణంలోని చక్రాల రోడ్డులో వెలిసిన హజరత్ ఫక్కు మియా వలి స్వాముల వారి 374 ఉరుసు ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి.భక్తులు పెద్ద ఎత్తున ఉరుసు ఉత్సవాలలో పాల్గొని స్వామివారి సన్నిధిలో పూలమాలలు,పూల చాదర్లు సమర్పించి మోక్కులు చెల్లించుకున్నారు. దర్గా నిర్వాహకులు దర్గా ప్రాంగణాన్ని విద్యుత్ కాంతులతో అలంకరించారు. భక్తులకు దర్గా ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. బుధవారం నిర్వహించే జియారత్ ఫాతిహాలతో ఉరుసు ముగుస్తాయని దర్గా నిర్వాహకులు తెలిపారు.

# జిల్లా పరిషత్ హైస్కూల్‌లో సుస్థిర ఆహార అలవాట్ల అంశంపై అవగాహన సదస్సు

- మంచి ఆహారాన్ని అలవర్చుకోవాలి, జింక్ ఫుడ్‌కి దూరంగా ఉండాలి
- చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి
- మంచి ఆహారపు అలవాట్లతో శరీర దృఢత్వాన్ని పెంచుకోవాలి
- ఎన్‌జిసి పాఠశాల కోఆర్డినేటర్ కృష్ణయ్య అధ్యాపక బృందం

**పెబ్బేరు, జూన్ 18 (పీపుల్స్ మోటివేషన్):-**




పెబ్బేరు మున్సిపల్ పట్టణం జిల్లా పరిషత్ హై స్కూల్ లో సుస్థిర ఆహారపు అలవాట్లు అనే అంశంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రధానోపాధ్యాయులు శ్రీ విష్ణు వర్ధన్ రావ్. వేదికపై ఎన్జిసి ,పాఠశాల కో ఆర్డినేటర్ డి. కృష్ణయ్య మరియు పాఠశాల ఉపాద్యాయులు శ్రీవిద్య, పుష్ప కుమారి, శ్రీనివాస్ గౌడ్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు జంక్ ఫుడ్ కి దూరంగా ఉండాలని, మంచి ఆహారపు అలవాట్లు అలవర్చుకుని దురలవాట్లు మానుకోవాలని సుస్థిర ఆహారపు అలవాట్లతో మంచి సమాజం నిర్మితమౌతున్నదని వారు వివరించారు.కూరగాయలు ఆకుకూరలతో పాటు పాలు, గుడ్డు కచ్చితంగా తీసుకోవడం ద్వారా శారీరక బలహీనతను అడిగమించవచ్చని సూచించారు. వనరులను అవసరం మేరకు వినియోగించుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు శ్రీవిద్య, పుష్ప కుమారి, డి. కృష్ణయ్య, శ్రీనివాస్ గౌడ్, నాగేంద్రం తదితరులు పాల్గోన్నారు.

# అంగన్‌వాడీ పాఠశాలలో బడిబాట కార్యక్రమం



**బేతంచర్ల, జూన్18 (పీపుల్స్ మోటివేషన్):-**

మండల కేంద్రమైన బేతంచర్ల పట్టణంలోని సంజీవ నగర్ కాలనీలో ఉన్న 13,14 అంగన్వాడి సెంటర్లలో బడిబాట కార్యక్రమం నిర్వహించినట్లు ఆయా పాఠశాలల టీచర్లు కే.రాధమ్మ,బి.మల్లేశ్వరమ్మ లు తెలిపారు. పాఠశాల లు పునఃప్రారంభమైన సందర్భంగా 3 నుండి ఐదు సంవత్సరాల పిల్లలను సంబంధిత అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించాలని,పాఠశాలలోచేరిన చిన్నారులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో పాటు, పౌష్టికాహారం, ఆట వస్తువులు,ఆకట్టుకునే ఛాయా చిత్రాలతో ఉన్న ప్రీ ప్రైమరీ పుస్తకాలను అందించి, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా,తమ సెంటర్లోని నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు వారు తెలిపారు.ఈ బడిబాట కార్యక్రమంలో ఆయాపి.శివమ్మ,విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అహోబిలం నవ నరసింహ స్వాములను దర్శించుకున్న రాయల్ కాప్స్ సభ్యులు

- స్వామివారిని దర్శించుకోవడం సంతోషంగా ఉంది
- స్వామివారి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా



**ఆళ్లగడ్డ, జూన్ 18 (పీపుల్స్ మోటివేషన్):-**

ఆళ్లగడ్డ మండల పరిధిలోని పుణ్యక్షేత్రమైన అహోబిలం నవ నరసింహ స్వాములను మంగళవారం స్వాతి నక్షత్రం సందర్భంగా రాయల్ కాప్స్ రాష్ట్ర గౌరవ సలహాదారుడు గూడూరు సంజీవ రాయుడు, ఏపీ తెలంగాణ యువ పొలిటికల్ ప్రెసిడెంట్ అంగం శివ రాయల్ జర్నలిస్ట్, రాయల్ కాప్స్ సభ్యులు మనోజ్,హరి, మధు,బండి రామచంద్రుడు, కొండలరావు, బాల నరేష్ లు దర్శించుకున్నారు. స్వామివారికి విశేష పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామివారిని స్వాతి నక్షత్రం లో దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు. స్వామివారి ఆలయ అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు.

# పత్తికొండ నియోజకవర్గంకు ఆటోమొబైల్ పెట్టుబడులు తీసుకురండి

- అడ్వకేట్ క్రాంతి నాయుడు పత్తికొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి




**పత్తికొండ, జూన్ 18 (పీపుల్స్ మోటివేషన్):-**

స్థానిక పత్తికొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కర్నూలు జిల్లాకు ఇద్దరూ కీలిక మంత్రిత్వ శాఖలు రావడం ఆనందంగా ఉంది అని, నూతనంగా కామర్స్ మరియు ఇండస్ట్రీస్ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన టీజీ భారత్ కి, ఇన్వెస్ట్మెంట్స్ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి కి అభినందనలు తెలియజేసి వారు రాష్ట్రంలో పెట్టుబడులు తీసుకురావడానికి చేస్తున్న ప్రయత్నాలు హర్శించితగ్గవి అని అన్నారు. అదే సమయంలో రాష్ట్రంలో ఆటోమొబైల్ మరియు ఆటోమోటివ్ అసెంబ్లీ ఇండస్ట్రీ కి రాయలసీమలోని కర్నూలు జిల్లా పత్తికొండ నియోజకవర్గం ఎంతో సానుకూలంగా ఉంటుంది అని ఇక్కడ రవాణా సౌకర్యం చాలా బాగుంది అని, హంద్రీనీవా రిజర్వాయర్, స్థలం అందుబాటులో ఉన్నాయి, ఇంతవరకు ఎవ్వరూ ఆ ప్రయత్నం చేయలేదు అని మీరు చేస్తే అత్యంత వెనుకబడిన ఈ ప్రాంతం అభివృద్ధి మరియు సాధికారత సాధిస్తుంది అని బహిరంగ లేఖ ద్వారా వారికి తెలియజేయడం జరిగింది. ఈ అంశం మీద మంత్రి టీజీ భారత్ ని, మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డిని, ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు గారిని త్వరలో కలుస్తాము అని ప్రాంత అభివృద్ధి కోసం పార్టీలకు అతీతంగా కృషి చేస్తాం అని అందుకు అందరూ సహకరించాలి అని కోరడం జరిగింది.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

## నీళ్లలో జారీ పడిన కూతురు..

**కూతురును కాపాడడానికి దూకి తండ్రి మృతి**



కరీంనగర్ : కరీంనగర్ జిల్లా కేంద్రానికి చెందిన విజయ్ కుమార్(47) నిన్న సెలవు దినం కావడంతో గుడికి వెళ్లి తిరుగు ప్రయాణంలో ఎల్ఎండీ రిజర్వాయర్ దగ్గరికి వెళ్లారు.. అక్కడ కూతురూ సాయినిత్య సెల్ఫీ దిగే క్రమంలో జారీ నీటిలో పడింది. కూతురు మునిగిపోవడం చూసి తండ్రి విజయ్, 10వ తరగతి చదివే కొడుకు విక్రాంత్ ఇద్దరు దూకారు.. ముగ్గురు మునిగిపోవడం చూసి తల్లి అరవడంతో అక్కడే ఉన్న మత్స్యకారుడు శంకర్ సాహసోపేతంగా నీటిలో దూకి కూతురును, కుమారుడిని కాపాడాడు. సంతోషంగా గడుపుతూ తమ కళ్ల ముందే తండ్రి చనిపోవడంతో పిల్లలు డాడీ వస్తాడు, డాడీకి ఎం కాలేదంటూ ఎడవడంతో అందరూ కన్నీటి పర్యంతమయ్యారు.

## పవన్ కళ్యాణ్‌కు వై ప్లస్ సెక్యూరిటీ

అమరావతి : డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణకు ప్రభుత్వం భద్రత పెంచింది. ఆయనకు వై ప్లస్ సెక్యూరిటీతో పాటు ఎస్కార్ట్, బుల్లెట్ ప్రూఫ్ కారును కేటాయించింది. మంగళవారం నాడు అయన మొదటిసారి సచివాలయానికి వెళ్లారు.

## అధికారులపై కుడా చర్యలు తీసుకోవాలి

అమరావతి : నిబంధనలను తుంగలో తొక్కి జగన్ మాయా మహల్ నిర్మాణానికి అనుమతి ఇచ్చిన అధికారులను విచారించాలి. కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని బహుజన ఐకాస అధ్యక్షుడు పోతుల బాలకోటయ్య అన్నరు. మాయా మహల్ రెడ్డి నుంచి ప్రభుత్వ సొమ్మును రికవరీ చేయాలి. ఆయన కోసం, ఆయన భార్య కోసం , పిల్లల కోసం సముద్ర వీక్షణం గా ప్రజల సొమ్ముతో నిర్మించిన మాయా మహల్ బాగోతాన్ని విశాఖ పట్నం ప్రజలకు చూపించాలి. తప్పు చేసిన అధికారులపై వేగ వంతం మైన చర్యలు తీసుకోవాలి. రుషికొండ మాయకు మద్దతు పలికే వైకాపా సోషల్ మీడియా హైనాలపై కూడా కేసులు పెట్టాలి. వట్టి మాటలు కట్టి పెట్టి, గట్టి చర్యలు తీసుకోవాలని అయన అన్నారు.

## ప్రజల ప్రాణాలతో చెలగాటం

**ఏలూరులో కానరాని పారిశుధ్యం**

**డంపింగ్ యాడ్ లను తలపిస్తున్న పలు ప్రాంతాలు**

**ఏలూరు :** నాగేంద్ర కాలనీ, చెంచు కాలనీ, లంబాడి పేట వెళ్లే ప్రధాన రహదారి పక్కనే డంపింగ్ యార్డ్ ల చెత్త పేరుకు పోయింది. ఆ చుట్టుపక్కల నివసించే ప్రజలు ఈ చెత్త వల్ల ఎన్ని రోగాలు వస్తాయో అని భయపడుతూ జీవిస్తున్నామని తెలియజేస్తున్నారు. మురికి కాలంలోనే కాకుండా , కృష్ణ కాలువలో కూడా చెత్త పేరుకుపోవడంతో దోమలు విపరీతంగా పెరిగిపోవడం, అందులోనే మురికి నీరు కూడా కలిసిపోవడంతో దుర్వాసన వస్తుందని ప్రజలు గగోలు పెడుతున్నారు.అలాగే తూర్పు వీధి గంగానమ్మ గుడి ప్రాంతాల్లో కూడా చెత్త విపరీతంగా పెరిగిపోవడం వల్ల ప్రజలు ఏ రోగాలు వస్తాయో, ఏ వైరస్ లు వస్తాయో అని భయపడుతూ జీవిస్తున్నామని. ఏలూరు వన్ టౌన్ ప్రాంతనికే ముఖ్యమైనది మెయిన్ బజార్ బిర్లాభం సెంటర్ అక్కడ గత కొన్ని నెలలుగా కాలువపై ఉన్న రాళ్లను తొలగించారు కానీ ఇప్పటికీ ఆ పని పూర్తి చేయకుండా అలాగే వదిలేయడంతో ఏలూరు చుట్టుపక్కల ప్రాంతాల నుండి ప్రజలు వారికి కావలసిన నిత్యవసర వస్తువులను కొనుగోలు చేయడానికి ప్రతిరోజు ఈ ఏరియాకి వస్తారు కానీ ఈ కాలువపై రాళ్లు తొలగించడంతో వాహనదారులు, పాదచారులు చాలా ఇబ్బంది పడుతున్నామని.దీనిపై జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ దుష్టసారించి ఏలూరులో పారిశుధ్యాన్ని చక్కదిద్దుతారని ప్రజలు కోరుకుంటున్నారు.

## భర్తను కొట్టి చంపిన భార్య, బంధువులు

**సూర్యాపేట:** సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలం, గుడుగుండ్లపాలెం లో దారుణం జరిగింది. భార్య భర్తల మధ్య గొడవల నేపథ్యంలో భర్త చిరంజీవిని భార్య అరుణ, ఆమె బంధువులు కొట్టి చంపారు. గత కొంతకాలంగా భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయి. భార్య అరుణ తల్లి గారి ఇంటి దగ్గర గుడుగుండ్లపాలెం లోనే ఉంటోంది. సోమవారం నాడు భార్య దగ్గరికి వచ్చి గొడవ చేసిన క్రమంలో భర్త చిరంజీవి నీ కట్టేసి కొట్టినట్టు సమచారం. దెబ్బలకు చిరంజీవి మృతి చెందాడు.చ పాలకవీడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## హుస్నాబాద్ తిరుమల గార్డెన్స్‌లో ఈ నెల 24న జాబ్ మేళా

**పోస్టర్‌ను ఆవిష్కరించిన మంత్రి పొన్నం ప్రభాకర్**

**హుస్నాబాద్ :** మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతా హుస్నాబాద్ నియోజకవర్గంలో తెలంగాణ ప్రభుత్వ రాష్ట్ర యువజన సర్వీస్ శాఖ పక్షాన ఈనెల 24న ఉదయం 10 గంటలకు సున్నా, నుండి పీజీ వరకు చదివిన వారందరికీ ఉద్యోగాలు కల్పించడానికి జాబ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. ఈ జాబ్ మేళా కార్యక్రమంలో సుమారు 5000 ఉద్యోగాలు నిరుద్యోగులకు కల్పించబడతాయి. సున్నా నుండి పిజి వరకు చదువుకున్న ప్రతి ఒక్కరు యువత ఈ జాబ్ మేళాను ఉపయోగించుకోవాలి.హుస్నాబాద్ ప్రజలందరికీ కోరుతున్నా నేను యువజన విద్యార్థి నాయకునిగా వచ్చిన తర్వాత విద్యార్థి, ఉద్యోగ అవకాశాలు కు సంబంధించి, వ్యవసాయ విద్యా ఆరోగ్యానికి ప్రాధాన్యత కల్పిస్తున్నటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నా.హుస్నాబాద్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో నుండి నిరుద్యోగ యువత తరలి రావాలి.జాబ్ మేళాలో ఉద్యోగం రాకుండా బయట దేశాల్లో విదేశీ స్కిల్స్ ట్రైనింగ్ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించబడతాయి.అక్కడ మంచి జీతాలు ఉన్న ఉద్యోగాలు కూడా వస్తాయి.యువజన శాఖ తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ జాబ్ మేళాలో అందరూ పాల్గొనాలి.హుస్నాబాద్ లోని తిరుమల గార్డెన్స్ లో ఉదయం 10:00 గంటల నుండి ఈ జాబ్ మేళా కార్యక్రమం జరుగును.

## ఇకపై ప్రకటనలకు స్వీయ ధ్రువీకరణ తప్పనిసరి

**హైదరాబాద్ :** ఇకపై ప్రకటనలకు స్వీయ ధ్రువీకరణ తప్పనిసరి ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రకటనలను జారీ చేయాలంటే. ప్రకటనలు ఇచ్చే వ్యాపార సంస్థలు, వ్యక్తులు ఇకపై స్వీయ ధ్రువీకరణ పత్రం సమర్పించాలని కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇవి మంగళవారం నుంచే అమలులోకి రానున్నాయి. ఈ నిబంధనను అమలు చేయడంలో ఇబ్బందులు తప్పకపోవచ్చని ప్రకటనకర్తలు,ప్రకటనల ఏజెన్సీల వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

# ప్రైవేట్ స్కూళ్లలో.. ఫీజుల మోత

**భరించేది ఎలా**

హైదరాబాద్, జూన్ 18, (పీపుల్స్ మోటివేషన్)

ఇంగ్లీషు మీడియంపై మోజు, కార్పొరేటు స్కూళ్లపై వ్యామోహంతో ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రైవేటు స్కూళ్లల్లో చేర్పిస్తున్నారు. ఖర్చు ఎంతైనా పర్లేదు%ొా% తమ బిడ్డల భవిష్యత్ బాగుండాలని ఆరాటపడుతున్నారు. ఎన్ని కష్టాలు భరించైనా సరే%ొా%. యాజమాన్యాలు నిర్ణయించిన ఫీజులను చెల్లిస్తున్నారు.ఇక ప్రైవేటు స్కూళ్ల యాజమాన్యాల సంగతి చూస్తే%ొా%.నిర్ణయించిన ఫీజు కంటే ఒక్క రూపాయి కూడా తక్కువ తీసుకునే పరిస్థితి ఉండదు. తల్లిదండ్రుల నుంచి ముక్కుపిండి ఫీజులు వసూలు చేస్తున్నారు. ప్రతి ఏడాది కూడా ఫీజులు పెంచుతూ%ొా% రకరకాల కారణాలు చెబుతున్నారు. ఫీజులు మాత్రమే కాకుండా%ొా% పుస్తకాలతో పాటు స్టేషనరీ అంటూ మరో రూపంలో కూడా దండుకునే పనిలో ఉంటున్నారు. మరోవైపు ప్రభుత్వం ఎన్ని ఆంక్షలు, నిబంధనలు తీసుకొచ్చినప్పటికీ%ొా%. వీరి దూకుడుకు కళ్లెం వేయలేని పరిస్థితులు కనిపిస్తున్నాయి.విద్యార్థుల నుంచి వేలకు వేల రూపాయలను ఫీజులుగా తీసుకుంటున్న ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు మౌలిక వసతుల కల్పన విషయంలో మాత్రం ఏం పట్టనట్లు వ్యవహరిస్తున్నాయి. బిల్డింగ్ నిర్వహణ నుంచి టీచర్ల జీతాల వరకు ఏ విషయం తీసుకున్నా%ొా%. లోపాల పుట్ట బయటపడే పరిస్థితులు ఉన్నాయి.హైదరాబాద్ తో పాటు రాష్ట్రంలోని చాలా పట్టణాల్లో ఉన్న ప్రైవేటు పాఠశాలలు ఇరుకైన భవనాల్లోనే నిర్వహిస్తున్నారు. 90 శాతం స్కూళ్ల పరిస్థితి ఇలాగే ఉంది. ఇరుకైన గదుల్లోనే తరగతులు జరుగుతున్నాయి. అందులోనూ సెక్షన్ వారీగా విభజిస్తూ%ొా%భవనమంతా పిల్లలతో కిక్కిరిసిపోయి ఉంటున్నాయి.విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు అవసరం. వాటితోనే మానసికోల్లాసం కలుగుతుందని, దేహధారుఢ్యం పెరుగుతుందని నిపుణులు చెబుతున్నప్పటికీ పెడచెవిన పెట్టేస్తున్నారు. ఎక్కువ సమయం స్కూల్ లోనే గడిపేస్తూ%ొా% పుస్తకాలతో కుస్తీ పడుతున్నారు. ఎంతసేపు చదువే ముఖ్యం అన్నట్లు%ొా% పాఠశాలలు వ్యవహరిస్తున్న తీరు ఉంటోంది. క్రీడా వసతులు లేక పలు రకాల ఆటలపై మక్కువ ఉండే విద్యార్థులు కూడా వెనకడుగు వేసే పరిస్థితులు ఉంటున్నాయి.ఓవైపు యథేచ్ఛగా ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు పాఠశాలలు%ొా%. విద్యార్థులకు కనీస వసతులు కల్పించడంలో విఫలమవుతున్నాయి. ఐదో తరగతి నుంచి పదోతరగతి విద్యార్థులకు కొన్ని రకాల ప్రయోగాత్మక (సైన్స్) పాఠాలు ఉంటాయి. వీటికి థియరీ క్లాసులు మాత్రమే చెబితే సరిపోదు. తప్పనిసరిగా ల్యాబ్ పాఠాలు ఉండాలి.అందులో మెరుగైన బోధన పరికరాలు ఉండేలా చూసుకోవాలి. దీనికంటూ ఓ ప్రత్యేక వ్యవస్థ ఉండాలి. కానీ చాలా ప్రైవేటు బడుల్లో ఇలాంటి వాటికి చోటు ఉండటం లేదు. ఈ విషయంలో ప్రభుత్వ బడులు ముందంజలో ఉంటున్నాయి.ప్రతి బడిలోనూ గ్రంథాలయం ఉండాలి. చాలా బడుల్లో నామమాత్రంగా




సింగిల్ రూమ్ లోనే ఏర్పాటు చేస్తూ%ొా% లెక్కలు చూపించుకుంటున్నారు. కొన్నింటిలో వాటి జాడే ఉండటం లేదు. ప్రైవేటు బడుల్లో అతిపెద్ద సమస్య శుభ్రమైన మూత్రశాలలు, మరుగుదొడ్లు లేకపోవటం%ొా%! వందలాది మంది విద్యార్థులు ఒకే భవనంలో ఉంటున్నప్పటికీ%ొా% వారి సంఖ్యకు అనుగుణంగా వీటి నిర్మాణాలు ఉండటం లేదు. ఫ్లోర్ల వారీగా ఏర్పాటు చేస్తున్నప్పటికీ%ొా% ఇవి ఏ మాత్రం సరిపోలేని పరిస్థితులు ఉంటున్నాయి. ఫలితంగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా బాలికలు చాలా సమస్యలను ఫేస్ చేస్తున్నారుచాలా ప్రైవేటు పాఠశాలలకు శాశ్వత భవనాలు ఉండటం లేదు. అద్దెకు భవనాలు తీసుకుంటూ నడిపిస్తున్నారు. గాలి, వెలుతురు కూడా సరిగా లేని బడులు చాలాచోట్ల దర్శనమిస్తున్నాయి. కొన్ని బడులకు ఫైర్ సెప్టీ సర్టిఫికెట్ లు కూడా ఉండటం లేదు.ప్రైవేట్/ కార్పొరేట్ బడుల్లో భారీగా ఫీజులు వసూళ్లు చేస్తున్నారు. ఇందులో ప్రధానంగా డొనేషన్ పేరుతో రాబడుతున్నారు. దీనికి సంబంధించి ఏ ఒక్క కాగితం కూడా ఉండదు. కేవలం స్కూల్ ఫీజుకు మాత్రం రశీదులు ఇస్తున్నారు. చట్ట ప్రకారం%ొా% డొనేషన్ లు తీసుకోవటం నిషేధం. కానీ దాదాపు అన్ని ప్రైవేటు బడులు%ొా% డొనేషన్ల పేరుతో కోట్ల రూపాయలను వెనక్కి వేసుకుంటున్నాయి.ఓవైపు డొనేషన్లు.. మరోవైపు ఫీజులు వసూలు చేసుకుంటూనే%ొా% అందులో పని చేసే టీచర్లకు మాత్రం అంతంతే అన్నట్లు జీతాలను చెల్లిస్తున్నారు. బీఈడీ, పీజీలు చేసి నైపుణ్యం ఉన్న టీచర్లకు కూడా తక్కువ జీతాలే ఇస్తున్నారు. కొన్ని ప్రీ ప్రైమరీ స్కూళ్లలో 5 నుంచి 15 వేల జీతంతోనే పలువురు టీచర్లు పని చేస్తున్నారు. ప్రైమరీ, హై స్కూల్ కు భోదించే టీచర్లకు రూ. 15 నుంచి రూ. 30 వేల లోపే చెల్లిస్తున్నారు. కొన్ని కార్పొరేట్ స్కూళ్లలో పని చేసే టీచర్లకు మాత్రం%ొా% రూ. 30 వేలకు జీతం ఇస్తున్న పరిస్థితులు ఉన్నాయి.చాలా బడుల యాజమాన్యాలు సకాలంలోనే విద్యార్థులు నుంచి ఫీజులు వసూలు చేస్తున్నప్పటికీ టీచర్లకు మాత్రం సకాలంలో ఇవ్వటం లేదు. నెల పూర్తి అయిన వారం నుంచి పది రోజులలోపు చెల్లిస్తున్నారు. ప్రైవేటు బడుల్లో పని చేసే చాలా మంది టీచర్లకు పీఎఫ్, ఆరోగ్య బీమా వంటి సౌకర్యం కూడా ఉండటం లేదు. కనీసం వీరి సమస్యల గురించి మాట్లాడే పరిస్థితి కనిపించటం లేదు. ఇక వేసవి సెలవులు వస్తే పూర్తిగా జీతాలు ఉండవు. ఈ టైంలో టీచర్ల చెప్పలేనన్నీ ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.తల్లిదండ్రులను ఆకర్షించేందుకు రకరకాల పేర్లతో పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నారు. మెయిన్ బ్రాంచ్ ఒక చోట ఉంటే%ొా%ఆ క్యాంపస్ కు అనుగుణంగా మరికొన్ని బడులు ఉంటున్నాయి. వీటిని ఒలంపియాడ్, టెక్నో, డిజిటల్, ఇంటర్‌నేషనల్, ఫౌండేషన్ వంటి రకరకాల పేర్లతో నడిపిస్తున్నారు.ఒక్కో క్యాంపస్ లో ఒక్కో విధంగా ఫీజులను వసూలు చేస్తున్నారు. చట్టప్రకారం%ొా% ఇలాంటి తోక పేర్లతో పాఠశాలలను నిర్వహించవద్దని ప్రభుత్వం పలుమార్లు ఆదేశాలు కూడా ఇచ్చింది. కానీ తమను ఆపేది ఎవరన్నట్టు%ొా% పలు ప్రైవేటు బడుల యాజమాన్యాలు ఇష్టారాజ్యంగా ముందుకెళ్తున్నాయి. పేరేంట్స్ కమిటీలు పేరుకే అన్న చందంగా మిగిలిపోతున్నాయి.ప్రైవేటు బడుల నిర్వహణ విషయంలో ప్రభుత్వం నుంచి స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికీ ఆశించిన మేర అమలు కావటం లేదు. ఫీజుల నియంత్రణ నుంచి బడుల్లో మౌలిక వసతులు, టీచర్ల నియాకం వరకు క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించాల్సిన అవసరం ఉంది. విద్యా సంవత్సరం ప్రారంభం దశలోనే తనిఖీలు కాకుండా%ొా% నిరంతరం జరిపేలా ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ప్రైవేటు బడులపై నిఘా వ్యవస్థ ఉండాలని%ొా% యథేచ్ఛగా ఫీజులు వసూలు చేసే బడులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.ప్రైవేటు బడుల్లో మౌలిక వసతుల కల్పనపై హిందుస్థాన్ టైమ్స్ తెలుగుతో ఉస్మానియా వర్శిటీ విద్యార్థి సంఘ నాయకుడు చటారి దశరథ్ మాట్లాడారు. ప్రైవేటు బడులు ఇష్టారాజ్యంగా అధిక ఫీజులను వసూలు చేస్తున్నాయని ఆరోపించారు. డొనేషన్లపై నిషేధం ఉన్నప్పటికీ%ొా%. భారీ స్థాయిలో తీసుకుంటున్నారని చెప్పారు. ప్రైవేటు బడుల ప్రాంగణంలో బుక్స్, స్టేషనరీ అమ్మవద్దని ఆదేశాలు ఉన్నప్పటికీ%ొా% చాలా బడులు ఈ తంతును కొనసాగిస్తున్నాయని తెలిపారు."హైదరాబాద్ నగరంలో ప్రైవేటు బడుల నిర్వహణ దారుణంగా ఉంటోంది. ఇరుకైన భవనాల్లో తరగతులు నిర్వహిస్తుండటంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కనీస మౌలిక వసతులు కూడా కల్పించటం లేదు. టెట్ అర్హత సాధించిన వారినే టీచర్లుగా రిక్రూట్ చేసుకోవాలి. ఫలితంగా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుంది. ప్రైవేటు టీచర్లు కూడా చాలా ఇబ్బందులు పడుతున్నారు. వారికి పే స్కేల్ అమలు చేయాలి. ఆరోగ్య బీమా వంటి సౌకర్యం కల్పించాలి. నిబంధనలు పాటించని స్కూళ్ల అనుమతులను రద్దు చేయాలి. ఫీజుల దోపిడిని నియంత్రించేందుకు సమగ్రమైన చట్టం తీసుకురావాలి" అని దశరథ్ అభిప్రాయపడ్డారు.

## ఛత్రినాకలో దారుణం

ప్రియురాలిపై కత్తి పీటతో దాడి చేసిన ప్రియుడు

హైదరాబాద్ : ఇది వరకే వివాహం జరిగి విడాకులైన మహిళతో ప్రేమ వ్యవహారం కొనసాగిస్తున్న ప్రియుడే అనుమానంతో ప్రియురాలిపై కత్తితో విచక్షణ రహితంగా దాడికి పాల్పడ్డ ఘటన ఛత్రినాక పోలీస్ స్టేషన్ పరిధిలో తీవ్ర కలకలం రేపుతుంది. వివరాలలోకి వెళితే....పాతబస్తీ ఛత్రినాక కు చెందిన శ్రావ్య (32) కు ఇది వరకే ఓ వ్యక్తి తో 2019 లో వివాహం జరిగింది. వారి మధ్య విబేధాలు తారా స్థాయికి చేరుకోవడంతో విడాకులు సైతం తీసుకున్నట్లు సమాచారం. గౌలిపుర కు చెందిన మణికంఠ, శ్రావ్య లు చిన్ననాటి స్నేహితులు. మొదటి భర్తతో విడాకుల అనంతరం శ్రావ్యతో మణికంఠ ప్రేమ వ్యవహారం నడుపుతున్నాడు. ఆమె కొన్ని రోజులుగా మణికంఠ తో దూరం గా ఉంటుండడంతో ప్రియురాలు మరొకరితో ను ప్రేమ వ్యవహారం నడుపుతుందన్న అనుమానంతో మంగళ వారం ఉదయం శ్రావ్య ఇంటికి వెళ్ళాడు. ఆమె ఒంటరిగా ఉన్న విషయాన్ని గమనించి మణికంఠ ఇంట్లోకి వెళ్ళాడు. ఆమెతో గొడవకు దిగాడు. వారి మధ్య మాటా మాటా పెరగడంతో ఇంట్లోని కత్తి పీటతో గొంతు కోయడంతో పాటు ముఖం పై దాడి చేశాడు. అరుపులు విని కిటికీ అద్దాలు పగులకొట్టి చూడగా ఈ దారుణం వెలుగులోకి వచ్చింది. తీవ్ర గాయాల పాలైన శ్రావ్య ను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

## కష్టాలు వింటూ...కన్నీళ్లు తుడుస్తూ...!

**మీ వెంట నేనున్నాంటూ "ప్రజాదర్బార్" లో లోకేష్ భరోసా**

మంగళగిరి : మంగళగిరి ప్రజల సమస్యలు తెలుసుకుని వారికి అండగా నిలిచేందుకు రాష్ట్ర మానవ వనరులు, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ చేపట్టిన ప్రజాదర్బార్ కష్టాల్లో ప్రజలకు స్వాంతన కలిగిస్తోంది. ప్రతిరోజూ వందల సంఖ్యలో ప్రజలు ఎటువంటి ఆంక్షలు లేకుండా నేరుగా ఉండవల్లి నివాసానికి చేరుకుని యువనేతకు తమ సమస్యలు చెప్పుకుంటున్నారు. ప్రజలు చెబుతున్న సమస్యలను సావధానంగా వింటున్న యువనేత లోకేష్ వారందరికీ మనోధైర్యాన్నిస్తూ మీకు అండగా నేనున్నానంటూ భరోసా ఇస్తున్నారు. తమ దృష్టికి వచ్చిన సమస్యలను ఆయాశాఖల అధికారులకు పంపి నిర్ణీత సమయంలో పరిష్కరించేందుకు ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటుచేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నివసించే ఉండవల్లి నివాసంలోనే లోకేష్ ఉంటున్నారు. సాధారణంగా సిఎం నివాసం వద్ద కట్టుదిట్టమైన పోలీసు భద్రత ఉంటుంది. గతంలో జగన్ నివాసం వద్ద అయితే దాదాపు ఒకటిన్నర కిలోమీటర్ల రోడ్డునే బ్లాక్ చేసిన సంగతి అందరికీ తెలిసిందే. అయితే చంద్రబాబు నివాసం వద్ద ప్రజలకు ఎటువంటి ఆంక్షలు లేవు. వందలమంది ప్రజలు సమస్యలు చెప్పుకునేందుకు ఉండవల్లి నివాసానికి విచ్చేసినప్పటికీ ప్రతిరోజూ ఉదయం 8గంటల నుంచి లోకేష్ ప్రతిఒక్కరినీ కలుసుకుని వారి సమస్యలు వింటున్నారు. మంగళగిరి ప్రజల కోసం తమ ఇంటి ద్వారాలు తెరిచే ఉంటాయని ఎన్నికల సమయంలో చెప్పిన మాటను ప్రజాదర్బార్ ద్వారా నిరూపిస్తున్నారు. మంగళవారం ఉదయం కూడా పెద్దసంఖ్యలో ప్రజలు లోకేష్ ను కలుసుకుని తమ సమస్యలు చెప్పుకున్నారు. మంగళగిరికి చెందిన 70 ఏళ్ల గుండూరు వెంకట సుబ్బమ్మ తనకు పెన్షన్ వితంతు మంజూరు చేయించి ఆదుకోవాలని లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. తాడేపల్లి సుందరయ్య నగర్ కు చెందిన బి.దుర్గా ప్రసాద్ తమకు ఇంటిపట్టా ఇప్పించడంతో పాటు తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. మంగళగిరి 19వ వార్డుకు చెందిన చిల్లపల్లి వీరమ్మ తల్లిలేని తన మనవడి చదువుకు ఆర్థికసాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. తొలగించిన ఒంటరి మహిళ పెన్షన్ ను పునరుద్ధరించాలని మంగళగిరి 12వ వార్డుకు చెందిన టి.జయమణి కోరారు. చేనేత కార్మికురాలైన తనకు ఇంటి స్థలం మంజూరుచేయించి ఆదుకోవాలని మంగళగిరి కొప్పురావుకాలనీకి చెందిన గంజి లత నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. మీ-సేవ వ్యవస్థపై ఆధారపడిన వారికి తగిన న్యాయం చేయాలని ఆంధ్రప్రదేశ్ మీ-సేవ సంస్థ నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. విజయవాడలో నిరసన సందర్భంగా, రాష్ట్రవ్యాప్తంగా సీపీఎస్ ఉద్యోగులపై నమోదు చేసిన 1600 కేసులను రద్దు చేయాలని ఏపీ సీపీఎస్ ఎంప్లాయిస్ అసోసిషయేన్ ప్రతినిధులు నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. ఆయుష్మాన్ హెల్త్ క్లినిక్ లలో పనిచేస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లను రెగ్యులర్ చేయడంతో పాటు, 23శాతం వేతన సవరణ, 9 నెలల జీతాల పెండింగ్ వంటి సమస్యలను పరిష్కరించాలని ఏపీఎంసీఏ అసోసియేషన్ ప్రతినిధులు కోరారు. బీటెక్ చదివిన తన కుమారుడికి ఉద్యోగం కల్పించాలని మంగళగిరికి చెందిన వి.దుర్గామల్లేశ్వరి కోరారు. ఆయా సమస్యలను విన్న నారా లోకేష్.. సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని వారికి హామీ ఇచ్చారు.



తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation
బుధవారం । జూన్ । 19 । 2024



# తూకంలో కోతలు.. అదనపు వసూళ్లు

**నాణ్యత ప్రమాణాలు గాలికి ...**

**పట్టింపులు లేని అధికారులు**

**కానరాని పర్యవేక్షణ....**

**జిల్లా కేంద్రమైన మండల కేంద్రమైన....**

**మోసాలకు నెలవు**

**పెద్దపల్లి :** అది జిల్లా కేంద్రమైన, మండల కేంద్రమైన పర్వాలేదు... ఇచ్చేవాడు ఎవరైనా మనకు కావాల్సింది డబ్బులు... జనాలు ఎలా పోయినా మాకేంటి.... జీతం డబ్బుల కంటే పెద్ద మొత్తంలో వచ్చే పైసలను ఎవరు వదులు కుంటారు... అనుకుంటున్నారేమో ఆయా శాఖల అధికారులు. ప్రజలకు నాణ్యతతో పాటు మోసం లేకుండాసేవలు అందించాల్సిన అధికారులు దుప్పటి వేసుకొని పడుకుంటున్నారు. హొటళ్ళు, కిరాణ షాపులు, చికెన్ సెంటర్ ఇలా చెప్పుకుంటూ పోతే మోసం చేయడానికి, వినియోగదారులను దోచుకొని జేబులు గుల్ల చేయాడానికి నిత్యం సదరు వ్యాపారస్తులు ఎదురు చూస్తూనే వున్నారు. ప్రజలకు ఏది నాణ్యమైనదో, తెలియక పోగా షాపుల వద్ద గ్రేడ్ ల వారిగా బోర్డులు పెట్టాల్సి ఉన్నా ఏ ఒక్క షాపు ముందు కనిపించడం లేదు. మరి అధికారులు ఈ విషయాలు ఎందుకు పట్టించుకోవడం లేదు. వినియోగదారులకు సరైన అవగాహన ఎందుకు కల్పించడం లేదు. పెట్రోల్ పంపుల్లో కల్తీ, పప్పు దినుసుల్లో కల్తీలు, చివరకు నిత్యావసరం వస్తువుల్లో కల్తీ జరుగుతున్నా సదరు శాఖ అధికారులు ఎందుకు స్పందించడం లేదు. వినియోగదారులు పిర్యాదు చేస్తే కానీ స్పందించనంత పని వారికేముందో ఆ దేవునికే తెలియాలి. వారు చేయాల్సిన పని నాణ్యమైన వస్తువులు వినియోగదారులకు అందేలా చూడాలి. కానీ వీరు చేస్తున్నదేమిటి. వినియోగదారులకు కాకుండా వ్యాపారులకు వంతపాడటమే వీరి డ్యూటీనా. జిల్లాలోనే ఇలా ఉంటే మండల, గ్రామస్థాయిల్లో అధికారుల పనితీరు ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. మనం కొనుగోలు చేసే ప్రతి వస్తువును ఎంఆర్ పీ రేటుకు తీసుకొని, బిల్లు ఇవ్వాల్సి ఉన్నా ఎక్కడా కూడా ఇది జరగడం లేదు. దీని వల్ల ప్రభుత్వ ఆదాయనికి పెద్ద మొత్తంలో గండి పడుతుందనే చెప్పాలి. ఇటు ప్రజలకు అటు ప్రభుత్వానికి సేవ చేయాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తడం లోని ఆంతర్యం ఏమిటో సదరు అధికారులు చెప్పాలి. జిల్లా కేంద్రానికి, మండల కేంద్రాలకు అనుకొని ఉన్న ఊర్లలో మొదలుకొని, ప్రతి గ్రామ పంచాయతీ లలో ప్రతి కిరాణా షాపుల్లో ప్రతి వస్తువు మీద ఎం ఆర్ పీకంటే ఎక్కువ మొత్తంలో తీసుకుంటున్నారు. శీతల పానీయాల మీద కూలింగ్ చార్జీల పేరుతో అధిక మొత్తం వసూలు చేస్తున్నారు. అలాగే గత సంవత్సరం కాలం నుండి జిల్లా కేంద్రంలోని చికెన్ సెంటర్ నిర్వాహకులు సిండికేట్ గా మారి, దోచుకుంటున్నా పట్టించు కోకవడం, దీనికి తోడుగా తూకం వేయడంలో హస్త వాసి ప్రదర్శిస్తున్నారనే ఆరోపణలు మెండుగా వినిపిస్తున్నాయి. ఇలా నిత్యం ప్రజలను ఏదో ఒక చోట దోపిడీ చేయడంతోపాటు నాణ్యమైన వాటిని అందించడంలో కూడా మోసాలలకు తెగబడు తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా అధికారులు క్షేత్ర స్థాయిలో విధులు నిర్వహించడంతో పాటు వినియోగదారులను చైతన్యం చేసే కార్యక్రమాలు, వారికి న్యాయమైన సేవలు అందించాలని పలు వర్గాల ప్రజలు కోరుతున్నారు.



# 45 రోజుల పసికందు పై పిచ్చికుక్క దాడి

తొర్రూరు : పిచ్చికుక్క దాడిలో 45 రోజుల చిన్న బాబు మృతి చెందిన సంఘటన మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం మడిపెల్లి గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్థుల తెలిపిన కథనం ప్రకారం.. తొర్రూరు మండలం మడిపల్లి గ్రామానికి చెందిన నకిరేకంటి ముత్తయ్య, ఉప్పలమ్మ దంపతుల కుమార్తె రేణుకకు నెల్లికుదురు మండలం చెట్ల ముప్పారం గ్రామానికి చెందిన వెంకన్నతో ఐదేళ్ల క్రితం వివాహమైంది. ఈ క్రమంలో వారికి మొదటి సంతానం బాబు పుట్టి అనారోగ్యంతో మృతి చెందగా, రెండో సంతానం లో బాబు జన్మించాడు. మూడవ సంతానంలో జన్మించిన 45 రోజుల బాబును ఇంటి ఆరుబయట మంచంలో పడుకోబెట్టి ఇంట్లో గ్యాస్ పై ఉన్న వంటను చూడడానికి వెళ్లింది. ఇంట్లో నుంచి బయటకు వస్తుండగానే పిచ్చికుక్క బాబును ఎత్తుకెళ్లింది. తీవ్రంగా గాయపడిన చిన్న బాబును వరంగల్ ఎంజీఎం తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ.. రాత్రి మృతి చెందాడు. దీంతో మడిపెల్లి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## బైకును ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు..

**మహిళకు గాయాలు**

**గుంటూరు :** నగరంలోని చుట్టుగుంట కూడలి ఎస్బీఐ బ్యాంక్ ఎదుట చిలకలూరిపేట వైపు నుంచి గుంటూరు వస్తున్న ఆర్టీసీ బస్సు మంగళవారం ఉదయం బైకను ఢీకొట్టింది. స్కూటీపై ఉన్న కోటమ్మ అనే మహిళ కాలుకు తీవ్ర గాయం అయింది. ఆమె బైక్పై వస్తూ చుట్టుగుంట సెంటర్ను దాటే ప్రయత్నం చేస్తోంది. అదే సమయంలో వేగంగా వస్తున్న అద్దంకి డిపో బస్సు ఢీకొంది. ట్రాఫిక్ వెస్ట్ సీఐ శ్రీనివాసరావు సంఘటనపై విచారణ చేపట్టారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసు మరో మలుపు

**హైదరాబాద్ :** తెలంగాణలో కొన్ని రోజుల నుంచి రాజకీయ దుమారం రేపుతున్న ఫోన్ ట్యాపింగ్ కేసులో రోజుకో కొత్త విషయం వెలుగులోకి వస్తోంది. ఇప్పుడు ఇందులో ఓ ఐటీ కంపెనీ కూడా భాగం ఉందనే అనుమానం కలుగుతోంది. తాజాగా ఆ సంస్థలో సోదాలు చేయడం కూడా సంచలనంగా మారుతోంది. ఫోన్ టాపింగ్ కేసు కీలక మలుపు తిరిగింది. ఎస్ఐబి కి టెక్నికల్ సపోర్టు అందిస్తున్న ఇన్నోవేషన్ ల్యాబ్ లో సిట్ అధికారులు సోదాలు చేశారు. కీలకమైన డాక్యుమెంట్స్, ఇతర సామగ్రి స్వాధీనం చేసుకున్నారు. హార్డ్ డిస్క్ లు సీజ్ చేశారు. మూడు సర్వర్లు, ఐదు మినీ డివైసెస్ తోపాటు హార్డ్ డిస్క్ లు సిట్ అధికారులు తమతో తీసుకెళ్లారు. కొన్నేళ్ల నుంచి ఎస్ఐబీకి టెక్నికల్ సపోర్టు ఇస్తున్న ఇన్నోవేషన్ ల్యాబ్ ఇప్పుడు ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇరుక్కుంది. దీంతో ఆ సంస్థ యాక్టివిటీస్ పై సిట్ అధికారులు ఫోకస్ పెట్టారు. ఈ ఉదయం ఇన్నోవేషన్ ల్యాబ్ ఛైర్మన్ రవి కుమార్ ఇల్లు కార్యాలయంలో సోదాలు చేపట్టారు. ఈ సంస్థ బెంగళూరు, హైదరాబాద్ లో ఆఫీస్ లు నిర్వహిస్తోంది. రెండు ప్రాంతాల్లోని ఆఫీసుల్లో కూడా తనిఖీలు చేపట్టారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో ఈ సంస్థ ప్రత్యేక కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేసిందని తెలుస్తోంది. ప్రతిపక్ష నేతల ఇళ్లతోపాటు మూడు జిల్లాల్లో కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేసినట్టు పోలీసులు చెబుతున్నారు. ఇలా ప్రతిపక్ష నేతలు సహా కీలకమైన వ్యక్తుల ఫోన్ ట్యాపింగ్ లో ఈ సంస్థ పాత్ర చాలా ఉందన్న అనుమానంతో నేటి సోదాలు సాగాయి. బెంగళూరు హైదరాబాద్ ఆఫీసుల్లో తనిఖీలు చేపట్టిన సిట్ బృందాలు అక్కడ సిబ్బందితో కూడా మాట్లాడారు. వారి స్టేట్ మెంట్ ను రికార్డు చేసుకున్నారు. కీలక పత్రాలు, హార్డ్ డిస్కులు, సర్వర్ లను స్వాధీనం చేసుకున్నారు. రవికుమార్ ఇంట్లో దాచిపెట్టిన హార్డ్ డిస్క్ లను కూడా పోలీసులు తీసుకున్నారు. ఫోన్ ట్యాపింగ్లో కీలక సూత్రధారిగా భావిస్తున్న ప్రణీత్రావు%ఔ% ఈ ల్యాబ్ సహాయంతోనే ప్రతిపక్షాలను ట్రాప్ చేశారని అంటున్నారు. ఎస్ఐబీకి టెక్నికల్ సపోర్ట్ అని చెబుతున్నా%ఔ% చేసేది మాత్రం ఫోన్ ట్యాపింగ్ వ్యవహారమే అని సిట్ అధికారులు అనుమానిస్తున్నారు.

# చినుకు జాడేది...!

**మబ్బులే తప్ప వర్షం పడని వైనం.**

**జూన్ లోనూ తప్పని ఒక్క ఘోత**

**ఎంతకి తగ్గని పగటి ఉష్ణోగ్రతలు**



**గోదావరిఖని :** వానకాలం వచ్చినా మబ్బులే తప్ప చినుకు జాడలేదు. ప్రస్తుతం పెద్దపెల్లి జిల్లాలో విభిన్న వాతావరణం నెలకొంది. అటు వ్యవసాయానికి అవసరమైన వర్షాలు కురువకపోవడంతో రైతులు ఆందోళనలో ఉన్నారు. అసలైన తొలకరి పలకరింపు కోసం రైతులు ఆశగా ఎదురుచూస్తున్నారు. గతేడాది జూన్ లో ఒక మోస్తారుగా వర్షాలు పడ్డాయి, ఆరంభంలోనే వరుణుడు కొంత కరుణించడంతో రైతులు ఉత్సాహంగా ఖరీఫ్ సాగు పనులు చేపట్టారు. కానీ... ఈ ఏడాది వరుణుడి జాడ కనిపించడం లేదు. జూన్ మూర?శిర కార్తె సగం కోటి కాలం గడిచిన నైరుతి రుతుపవనాల ప్రభావం ఎక్కడ కాన రావడం లేదు. వర్షాలతో చల్లబడాల్సిన వాతావరణం భానుడి భగ భగాలతో మండిపోతుంది. ఏప్రిల్, మే నెలల్లో సూర్య ప్రతాపంతో అల్లాడిన ప్రజలు... జూన్, లో వర్షాలతో కొంత సేద తేరచ్చని, ఆశించారు. కానీ అది నిరాశ అవుతుంది. దట్టమైన మబ్బులు పడుతున్నా. గాలి దుమారంతో కూడిన చిరుజల్లులే పడుతున్నాయి తప్ప ఇప్పటివరకు భారీ వర్షం నమోదైన దాఖలు లేవు. అయితే రోజురోజుకు ఉష్ణోగ్రతలు మళ్లీ పెరుగుతున్నాయి. మండే ఎండలకు ఊకపోత తోడవడంతో ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. పగటి ఉష్ణోగ్రతలు పెరగడమే కాక రాత్రిపూట కూడా వాతావరణం వేడి గానే ఉంటుంది. జూన్ తొలి వారంలోనే వర్షాలు ప్రారంభమై, రెండో వారం నాటికి వాతావరణం పూర్తిగా చల్లబడాలి. కానీ ఇప్పటికీ సూర్యుడు తన ప్రతాపాన్ని చూపిస్తూనే ఉన్నాడు. జిల్లాలో మంగళవారం సుమారు 40 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అటు గాలిలో తేమ 70% ఉండడంతో ప్రజలు ఊకపోతుతో అల్లాడిపోతున్నారు. మరో వారం రోజుల పాటు ఇవే ఉష్ణోగ్రతలు కొనసాగుతాయని వాతావరణం శాఖ హెచ్చరించడంతో ఆందోళన చెంచుతున్నారు. మృగశిర కార్తెకు ముందు రెండు రోజులు మాత్రమే, ఉరుములు, మెరుపుతో కొంత ఆశలు రేకెత్తించాయి. అయితేఆరితలోనే గాలులు వేయడంతో మేఘాలు తేలిపోయాయి. ఆ తర్వాత రోజు ఇదే పరిస్థితులు నెలకొంటున్నాయి. విత్తుకునేందు కొనేందుకు. మరి కొంత సమయం ఉన్నప్పటికీ సీజన్ ప్రారంభంలోనే కాలం కలిసి రాకపోవడంతో కర్షకులు ఆందోళన చెందుతున్నారు.

# డ్యూటీకి రాకుండా మస్టర్ పడితే వేటు

**అటెండెన్స్ పడ్డాక ఆఫీసు దాటితే ఉపేక్షించేది లేదు**

**క్రమశిక్షణ, సమయ పాలన పాటించని ఉద్యోగులు**

**అధికారులపై కఠిన చర్యలు**

**సింగరేణిసిఎండీ.ఎన్.బలరామ్**

**గోదావరిఖని:** భూ గర్భ గనుల్లో రోజూ అధికారులు పని ప్రదేశాలు తనిఖీ చేయాలి కంపెనీ మనుగడ సాగాలంటే పని సంస్కృతి మరింత మెరుగుపడాల్సిందే సీఎండీ.ఎన్.బలరామ్ స్పష్టీకరణ చేశారు.సింగరేణి భవన్,జూన్ 18, 2024

సింగరేణి లో ఇప్పటి వరకు బొగ్గు ఉత్పత్తి పై ప్రత్యేక దృష్టి సారించిన సంస్థ ఛైర్మన్. మరియు ఎండి ఎన్.బలరామ్ ఇప్పుడు కంపెనీలో పని సంస్కృతిని పెంచేందుకు కీలక చర్యలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా కార్యాలయాల్లో ఉద్యోగులు,అధికారుల సమయ పాలనపై ప్రత్యేక దృష్టి సారించారు.గనులు, కార్యాలయాల్లో పనిచేస్తున్న కొందరు డ్యూటీలకు రాకున్నా కూడా మస్టర్ పడుతున్నట్లు.. మరి కొందరు మస్టర్ పడి బయటకు వెళ్తున్నట్లు నిఘా వర్గాల ద్వారా వచ్చిన ఫిర్యాదులపై ఆయన తీవ్రంగా స్పందించారు.అలాగే భూ గర్భ గనుల్లో పని ప్రదేశాలను సంబంధిత అధికారులు రోజూ తనిఖీ చేయకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ మేరకు ఆయన మంగళవారం హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి ఒక ప్రకటన విడుదలచేశారు.సింగరేణిలోఉద్యోగులు,అధికారులంతా కూడా ఇకపై రోజూ తప్పనిసరిగా బయో మెట్రిక్ అటెండెన్స్ నమోదు చేసుకోవాలని..దీనిపై ఆయా ఏరియాజీఎంలు, విభాగాధిపతులు చర్యలు తీసుకోవాలన్నారు.అలాగే భోజన విరామం పూర్తయిన తర్వాత నిర్ణీత సమయంలో మళ్లీ సీట్లలో కూర్చొని పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు.లంచ్ బ్రేక్ లోచాలా మంది మూడుగంటల పాటు విరామం తీసుకోవడం ద్వారా తమ పనులు. ఫైళ్లు పెండింగ్ లోఉంటున్నాయని పలువురు సీఎండీ దృష్టికి తీసుకొచ్చారు.దీనిపై ఆయన సెక్యూరిటీ విభాగం ద్వారా నివేదికలుతెప్పించుకున్నారు. గతంలో సింగరేణి ఆసుపత్రులలో,డిస్పెన్సరీలలో వైద్యులు,సిబ్బంది సకాలంలో విధులకు రాకపోతే మెమోలు జారీ చేసిన ఆయన ఇప్పుడు సమయ పాలనను పాటించని వారిపైనాకఠిన చర్యలు తీసుకోవడంజరుగుతుందని స్పష్టం చేశారు.సింగరేణిలోని ప్రతి ఉద్యోగి,అధికారి కచ్చితమైన సమయపాలన పాటించాలని,డ్యూటీలో చేరిన తర్వాత బయటకు వెళ్ళటం గాని,పని చేయకుండా కూర్చోవడం గాని చేయకూడదన్నారు. ఈ విషయంలోఎంతటి పెద్ద వారైనా,పలుకుబడి ఉన్నవారైనా సరే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. బొగ్గు ఉత్పత్తి చేస్తున్న కార్మికులు ఎనిమిది గంటలు పనిచేస్తున్నారని..వారికి సంబంధించిన సంక్షేమం, ఇతరత్రా పనులను నిర్వర్తించే ఉద్యోగులు,అధికారులు మరింత బాధ్యతాయుతంగా ఉండాల్సిన అవసరం ఉంటుందన్నారు.అలాగే కార్యాలయంలో పనిచేసే ఉద్యోగులలో కొందరుఏదో ఒక కారణం చూపి.తాము పనిచేసే కార్యాలయాలను వదిలి వరండాల్లో తిరగడం,బయటికి వెళ్లడం,కబుర్లతో కాలక్షేపం చేస్తే సంబంధిత విభాగాధిపతులపై చర్యలు ఉంటాయన్నారు. దీనిపై నిఘావిభాగం నుంచి ఎప్పటికప్పుడునివేదికలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సింగరేణి సంస్థ వ్యాపార విస్తరణలోభాగంగాఇతర రంగాల్లోకిఅడుగులు పెడుతోందని..కంపెనీ ఉత్పాదకత పెరగాల్సిన అవసరం ఎంతో ఉందని.. ఇందులోఉద్యోగులు, అధికారులు క్రమశిక్షణతో విధులు నిర్వర్తించడం అత్యవసరమన్నారు. ముఖ్యంగాప్రైవేట్ రంగంతో పోటీ పడుతున్నమన సంస్థ మనుగడ సాగాలంటే పని గంటలను సద్వినియోగం చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఒక క్రమశిక్షణ గల సంస్థగా సింగరేణిని రూపుదిద్దడంలో ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.ఎక్కువ మంది కార్మికులు,ఉద్యోగులు, అధికారులు సంస్థ పట్ల అభిమానంతో,వేరెవరో చెప్పే అవసరం లేకుండానే తమకు ఇచ్చిన పనిని అంకిత భావంతో పూర్తి చేస్తున్నారని,డ్యూటీ.సమయం మొత్తంపనిచేస్తున్నారని,అటువంటి వారిని అందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కానీ కొందరు విధులకు గైర్హాజరవుతూ.మస్టర్. పడికూడ బయటకు వెళ్లడం లేదా డ్యూటీలో ఉండి కూడా పనిచేయకుండాఉంటున్నారని, ఇలాంటి వారి వల్ల ఇతరులు కూడా పాడైపోయే అవకాశం ఉందనీ హెచ్చరించారు.పని సంస్కృతిని దెబ్బతీస్తే యాజమాన్యం కఠిన చర్యలు తీసుకుంటుందని.. అవసరమైతే క్రమశిక్షణ లేని ఉద్యోగులను విధుల నుంచి తొలగించడానికి వెనకాడబోమన్నారు. కార్పోరేట్ లో 32 మంది ఆలస్యంగా%ఔ%సంస్థ ఛైర్మన్ మరియుఎండీ ఆదేశాల మేరకు సింగరేణి సెక్యూరిటీ విభాగం వారు మంగళవారం ఉదయం కొత్తగూడెంలోని సింగరేణి కార్పోరేట్ ఆఫీసులో ఉద్యోగులు విధులకు వచ్చే సమయాన్ని,భోజనానికి వెళ్లే సమయాలను రికార్డు చేశారు. ఆలస్యంగా వచ్చిన 32 మంది ఉద్యోగులవివరాలను సంబంధిత శాఖలకు పంపించారు.ఆయా విభాగాల అధిపతులు వారిని మందలించారు.ఇకపై నిరంతర ప్రక్రియగా సమయ పాలనను నమోదుచేయడం జరుగుతుందని సీఎండీ స్పష్టం చేశారు.ఉద్యోగుల పని సంస్కృతిని పరిశీలించేందుకు అన్ని ఏరియాల జీఎంలు కార్యాలయాల్లో,గనుల్లో ఆకస్మిక తనిఖీలు చేయాలని ఆదేశించారు.

## ఈనెల 24 నుంచి అసెంబ్లీ సమావేశాలు

అమరావతి : ఈనెల 22న ఏపీ కెబినేట్ మీటింగ్.. అలాగే 24 నుంచి 5 రోజులపాటు అసెంబ్లీ సమావేశాలు జరుగనున్నట్లు సమాచారం. నిజానికి నేడు కెబినేట్ సమావేశం, గురువారం నుంచి అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని ప్రభుత్వం అనుకుంది. అయితే, కొందరు మంత్రులు ఛార్జ్ తీసుకోకపోవడంతోవాయిదా వేయనున్నట్లు తెలుస్తోంది.

## వైసీపీకి మాజీ మంత్రి రాజీనామా

మాజీ మంత్రి, ప్రకాశం జిల్లా దర్శి మాజీ ఎమ్మెల్యే శిద్దా రాఘవరావు వైసీపీకి రాజీనామా చేశారు. రాజీనామా పత్రాన్ని పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డికి పంపారు. వ్యక్తిగత కారణాల రీత్యా పార్టీ నుంచి తప్పుకుంటున్నట్లు శిద్దా ప్రకటించారు. 2014లో చంద్రబాబు హయాంలో మంత్రిగా పని చేసిన శిద్దా 2019లో ఒంగోలు టీడీపీ ఎంపీగా పోటీ చేసి ఓడిపోయారు. అనంతరం టీడీపీకి రాజీనామా చేసి వైసీపీలో చేరారు.


## ఆర్టీసీ మహిళా సిబ్బందికి సీఎం అభినందనలు

కరీంనగర్ : ఆర్టీసీ మహిళా సిబ్బందికి సీఎం అభినందనలుకరీంనగర్ బస్‌స్టేషన్‌లో గర్భిణికి కాన్పు చేసిన ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. ఈ సందర్భంగా టీజీఎస్ ఆర్టీసీ మహిళా సిబ్బందికి అభినందనలు తెలిపారు. సకాలంలో స్పందించడం వల్ల తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారని పేర్కొన్నారు. విధి నిర్వహణలో ఇలాగే మంచి పేరు తెచ్చుకోవాలని ఆశిస్తున్నట్లు సీఎం ట్విటర్‌లో పోస్టు పెట్టారు.

# బిఆర్ ఎస్ ఎమ్మెల్సీలకు కాంగ్రెస్ వల..!?

**కడియం శ్రీహరిని రంగంలోకి దింపిన కాంగ్రెస్ అదిష్టానం..!!**

**మాజీ మంత్రి ఎర్రబెల్లిపై పై చేయి సాధించేందుకు వ్యూహాత్మక ఎత్తుగడ**



హైదరాబాద్ : తెలుగుదేశం లో ఉన్నప్పటి నుండి కడియం శ్రీహరి సన్నిహితులుగా ఉన్న మాజీమంత్రి, ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్, ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు, శాసనమండలిలో బలం పెంచుకునే దిశగా పావులు కదుపుతున్న కాంగ్రెస్. ఉమ్మడి వరంగల్ జిల్లాలో భారాసను బలంగా దెబ్బకొట్టాలనే ఆలోచనతో పావులు కదుపుతున్న కాంగ్రెస్ పార్టీ. ఎమ్మెల్సీలు బస్వరాజు సారయ్య, బండా ప్రకాష్ లకు కాంగ్రెస్ కండువా కప్పించాలని మాజీయంపి రామసహాయం సురేందర్ రెడ్డి సహాయం కోరిన కాంగ్రెస్ పార్టీ. వారిద్దరితో చర్చించే బాధ్యత ఖమ్మం యంపి రామసహాయం రఘురాంరెడ్డి కి అప్పగింత. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఆరుగురు ఎమ్మెల్సీలలో పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, సిరికొండ మధుసూదనాచారి మినహా, మిగిలిన నలుగురి పైన కాంగ్రెస్ గురి పెట్టింది.

## ఈ నెల 23న సీఎం చంద్రబాబు కుప్పం పర్యటన



అమరావతి : ఈ నెల 23న సీఎం చంద్రబాబు కుప్పం పర్యటన..? సీఎం చంద్రబాబు ఈ నెల 23న చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గానికి రానున్నట్లు పార్టీ వర్గాల ద్వారా తెలుస్తోంది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, సీఎం హోదాలో తొలిసారి తన సొంత నియోజకవర్గంలో రెండు రోజులపాటు పర్యటించనున్నారు. ఈ మేరకు పార్టీ వర్గాలు ఏర్పాట్లు చేస్తున్నాయి. అందులో భాగంగా ఎస్పీ మణికంఠ చందోలు కుప్పం అర్బన్ పోలీస్ స్టేషన్ను పరిశీలించారు.

# జగన్ అసెంబ్లీకి వెళ్తారా..?

అమరావతి : ఏపీ మరో రెండ్రోజుల్లో అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ప్రొటెం స్పీకర్ ఎమ్మెల్యేలతో తొలిరోజు ప్రమాణ స్వీకారం చేయిస్తారు. గత ఎన్నికల్లో 151 సీట్లతో చరిత్ర సృష్టించిన వైసీపీ ఈసారి 11 సీట్లకు మాత్రమే పరిమితమై ప్రతిపక్ష హోదానూ కోల్పోయింది.ఈ నేపథ్యంలో వైఎస్ జగన్ అసెంబ్లీకి వెళ్తారాదా అన్నది ఆసక్తికరంగా మారింది. రాని పక్షంలోసమావేశాల అనంతరం స్పీకర్ ఛాంబర్లో ఆయన ప్రమాణ స్వీకారం చేస్తారు.

## హరీష్ రావు కేటీఆర్ లకు కౌంటర్ ఇచ్చిన మంత్రి శ్రీధర్ బాబు

**మేము చెప్పిన ప్రతీ మాట కు కట్టుబడి ఉన్నాం**

**మీరు వదిలిన అస్తవ్యస్థ ఆర్థిక వ్యవస్థ ను సెట్ చేస్తున్నాం**

హైదరాబాద్ : చంద్రబాబు ను ఉదాహరణ గా తీసుకున్నారంటే అంటే హరీష్ రావు పరిస్థితి అర్థం అవుతుంది.తెలంగాణ ప్రజల ఆలోచన లను అమలు చేస్తాం. ఏపీ ఆలోచన లు కాదు.12 ఏళ్ల తర్వాత గ్రూప్ -1 పరీక్ష మేమే నిర్వహించాం.త్వరలో జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేస్తాం. మూడు నెలలు పరిపాలన చేయగానే. ఎలక్షన్ కోడ్ వచ్చింది. ఇప్పుడే కోడ్ ముగిసింది. హామీలు అమలు చేస్తాం.ఆశ వర్కర్ల గురించి మాట్లాడే హక్కు హరీష్ కు లేదు. వాళ్ల హయాంలో గుర్రాల తో ఆశ వర్కర్స్ ను తొక్కించారు.పెద్దపల్లి లో జరిగిన ఘటన పై విచారణ జరుగుతుంది. ఘటన జరగడం దురదృష్టకరం.శాంతి భద్రత విషయం లో మా ప్రభుత్వం సీరియస్ గా ఉంది.మతఘర్షణ ల విషయం లో సీరియస్ గా ఉన్నాం. వెనక ఎవరి హస్తం ఉన్న ఉక్కు పాదం తో అణిచివేస్తాం.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

## హోం శాఖ మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా ఎస్పీ



మచిలీపట్నం : కృష్ణాజిల్లా తాడిగడప లోని క్యాంపు కార్యాలయానికి వచ్చిన హోం శాఖా మంత్రి వంగలపూడి అనిత ని మంగళవారం జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి మర్యాదపూర్వకంగా కలిసారు. పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎస్పీ తో పాటు ఏ ఆర్ అడిషనల్ ఎస్పీ ఎస్ వి డి ప్రసాద్, గన్నవరం డిఎస్పి జై సూర్య హోం మంత్రి కిఅభినందనలు తెలిపారు.

## అంబర్పేట తిలక్ నగర్‌లో ప్రైవేట్ స్కూల్ వ్యాన్ బీభత్సం

**రెండు దుకాణాలు ధ్వంసం**

హైదరాబాద్ : స్కూల్ వ్యాన్ దూసుకెళ్లడంతో వెల్డింగ్ షాప్, టీ స్టాల్స్ సామాగ్రి ధ్వంసం అయింది.ఘటన అంబర్ పేట తిలక్ నగర్ లో జరిగింది. స్కూల్ విద్యార్థులకు ఎక్కించుకోవడానికి వెళుతుండగా ఈ ఘటన జరిగింది. సంఘటన జరిగిన సమయంలో వ్యాన్లో విద్యార్థులు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. డ్రైవర్ మితిమీరిన వేగం, నిర్లక్ష్యం కారణంగానే ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు ఆరోపణ. దీంతో ట్రాఫిక్ భారీగా స్తంభించి పోయింది. డ్రైవర్ ను నల్లకుంట పోలీస్ స్టేషన్ కు తరలించారు.

## కన్నాల కవి లక్ష్మణ్‌కు సన్మానం

**మంథని :** తిరుపతి లోని శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయంలో అంతర్జాతీయ గుర్తింపు పొందిన సాహిత్య సాంస్కృతిక సామాజిక సేవ సంస్థ శ్రీ కళవేదిక తెలుగుశాఖ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన జాతీయ శతాధిక సాహిత్య కవి సమ్మేళనం లో మంథని మండలం కన్నాల గ్రామానికి చెందిన పోయిల లక్ష్మణ్ పాల్గొని పల్లెటూరి జానపద గీతం ఆలపించారు. అతని జానపదాన్ని మెచ్చిన సంస్థ నిర్వాహకులు కవి లక్ష్మణ్ ను సన్మానం నిర్వహించి ప్రశంస పత్రంతో పాటు జ్ఞాపిక అందజేశారు. ఈ కార్యక్రమంలో కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ డా.కత్తిమండ ప్రతాప్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీమతి డా. ధానాసి ఉషరాణి, వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ఉపకులపతి పి. కుసుమ కుమారి, పంచ గుణిత సహస్రావధాని తి.తి.దే. సభ్యులు డా. మేడసాని మోహన్, తెలుగు రాష్ట్రాల కవులతో పాటు తమిళ, కన్నడ కవులు పాల్గొన్నారు.

## అల్లర్ల కేసులో పలువురు అరెస్టు

**అదుపులో శాంతి భద్రతలు**

**జిల్లా ఎస్పి డా.బి.బాలస్వామి**

**మెదక్ :** మెదక్ పట్టణంలో ఇరు వర్గాల్లో జరిగిన గొడవలు అదుపులోకి వచ్చాయని గొడవలకు కారణమైన ఒక వర్గానికి చెందిన 16 మందిని మరో వర్గానికి చెందిన 11 మందిని అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించామని అన్నారు. రెండు వర్గాల మధ్య జరిగిన గొడవల కారణాంగా ఇతర జిల్లాల నుంచి పోలీస్ ఫోర్స్ తెప్పించి అంతా అదుపులోకి తెచ్చినట్టు తెలిపారు. సోషల్ మీడియా వేదిక అనగా వాట్సాప్, ట్విట్టర్,ఫేస్ బుక్ మొదలైన వాటి ద్వారా వచ్చే ఎలాంటి వదంతులను ప్రజలు నమ్మవద్దని సూచించారు. ఎవరైనా ఉద్దేశ్యపూరకంగా సోషల్ మీడియాలో కానీ మరే ఇతర రకంగా గొడవలు పెట్టాలనుకుంటే వారిపై చట్ట పరమైన చర్యలు ఉంటాయని, సోషల్ మీడియా పై నిఘా నడుస్తున్నదని గొడవలకు కారణమైన ఎవరిని వదలమని హెచ్చరించారు. సోషల్ మీడియాలో విద్వేషకర, రెచ్చగొట్టే, తప్పుడు పోస్టులు పెట్టవద్దని అలా కాదని ఎవరైనా తప్పుడు, రెచ్చగొట్టే పోస్టులు పెట్టే వారిని జిల్లా పోలీసులు నిరంతరం గమనిస్తారని అలాంటి వారిపై చట్ట ప్రకారం కేసులు పెట్టి కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. సామాజిక మాధ్యమాల్లో అనవసర పోస్టులు, కామెంట్స్, సోషల్ మీడియాలో పెట్టవద్దని, తప్పుడు, రెచ్చగొట్టే ఆరోపణలు అలాగే శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా సామాజిక మాధ్యమాలు అయిన వాట్సప్, ఫేస్బుక్, ట్విట్టర్, ఇన్స్టాగ్రాం, టెలిగ్రామ్, యూట్యూబ్ లాంటి సామాజిక మాధ్యమాలను వేదికగా చేసుకోని తప్పుడు, విద్వేషకర పోస్టులు చేసిన,షేర్ చేసినా తగిన చర్యలు తప్పవని గొడవలకు సంబంధించిన అన్ని వీడియోలు ఉన్నాయని, వాటి ఆధారంగా నిందితులను గుర్తించామని చెప్పారు. ఇట్టి గొడవలపై సమగ్ర విచారణ జరుగుతున్నదని గొడవలకు కారణమైన ఎవరిని విడిచిపెట్టేది లేదని ఎవరు కూడా చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవద్దని ఏమైనా అనుమానాలు ఉంటే సంబంధిత అధికారులను సంప్రదించాలని అన్నారు.

## చోరీ కేసులో నిందితుడు అరెస్ట్

బద్వేలు : రాయచోటి పట్టణంలో ఇటీవల ఒంటరిగా రోడ్డుపై వెళుతున్న మహిళల మెడలో దొంగతనం జరిగిన విషయం అందరికీ తెలిసినదే. ఈ విషయమై సీఐ సుధాకర్ రెడ్డి ఆదేశాలతో ఎస్సై భక్తవత్సలం మరియు సిబ్బంది కొత్తపల్లి ఏరియాలో నివాసం ఉండే షేక్ మహమ్మద్ మోసిన్ అను వ్యక్తిని అరెస్టు చేసి గౌరవ రాయచోటి కోర్టు యందలి హాజరు పరుచగా గౌరవ కోర్టు వారు ముద్దాయికి 14 రోజుల రిమాండ్ ను విధించడం జరిగినదని తెలుపడమైనది. అలాగే ముద్దాయి వద్ద 26 గ్రా” గొలుసు, 40 గ్రాములు కలిగిన 2 గొలుసులను స్వాధీన పరుచుకున్నామని, వీటి విలువ సుమారు 4 లక్షల రూపాయలు ఉంటుందని,అలాగే దొంగతనానికి ఉపయోగించిన సుజుకి ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేశామని తెలుపడమైనది.ఈ ఆపరేషన్ ప్రక్రియలో సిబ్బంది జగన్,బర్కత్,మహేంద్ర మరియు సురేంద్రలు పాల్గొన్నారు.

# మోడీ ప్రభుత్వం మైనార్టీలో.. ఉందనే ప్రచారం

**ఎంపీలను కాపాడుకొనే ఎత్తు గడ ..ఆత్మ రక్షణలో కాంగ్రెస్ పార్టీ ...**

**న్యూఢిల్లీ, జూన్ 18**

కేంద్రంలో వరుసగా మూడోసారి ఎన్డీయే ప్రభుత్వం కొలువుదీరింది. ప్రధానిగా మోదీ బాధ్యతలు చేపట్టారు. ఎన్డీయే మిత్రపక్షాలకు 292 మంది ఎంపీల బలం ఉంది. బీజేపీ సొంతంగా 240 మంది ఎంపీలున్నారు. ఎన్నికలకు ముందే బీజేపీ మరికొన్ని పార్టీలతో కలిసి ఎన్డీయే కూటమిగా బరిలోకి దిగింది. ఎన్డీయే కూటమి ప్రభుత్వాన్ని గెలిపించాలని ప్రధాని మోదీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సొంతంగా తమకు 300కు పైగా సీట్లు వస్తాయని బీజేపీ ఆశించింది. కానీ ఫలితం భిన్నంగా వచ్చింది. కేంద్రంలో ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన సంఖ్యాబలం బీజేపీకి రాకపోయినప్పటికీ.. ఎన్డీయే ప్రభుత్వం కేంద్రంలో ఉండాలని ప్రజలు తీర్పునిచ్చారు. ప్రధానమంత్రిగా మోదీ అభ్యర్థిత్వానికి ఎన్డీయే భాగస్వామ్యపక్షాలు ఓకే చెప్పాయి. దీంతో మోదీ వరుసగా మూడోసారి ప్రధాని అయ్యారు. మరోవైపు కాంగ్రెస్ మాత్రం బీజేపీకి ప్రభుత్వ ఏర్పాటుకు సంఖ్యాబలం లేదని.. మోదీ ప్రధానిగా బాధ్యతలు స్వీకరించడం అనైతికమంటూ కాంగ్రెస్‌తో పాటు ఇండియా కూటమిలోని భాగస్వామ్యపక్షాలు రాజకీయ విమర్శలు చేస్తున్నాయి. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఓ అడుగు ముందుకేసి మోదీ ప్రభుత్వం మైనార్టీలో ఉందని.. ఎప్పుడైనా కూలిపోవచ్చున్నారు. అదే సమయంలో ఈ ప్రభుత్వం కూలిపోవాలని తాము కోరుకోవడం లేదంటూ మరో వ్యాఖ్య చేశారు. వాస్తవానికి మోదీ ప్రభుత్వం మైనార్టీలో ఉందా.. తగిన సంఖ్యా బలంతో ప్రభుత్వం ఏర్పాటుచేసిందా అనే విషయంలో ఎటువంటి అనుమానాలు అవసరం లేదు. ఎందుకంటే ఎన్నికలకు ముందే ఎన్డీయే కూటమిగా ఏర్పడి ప్రజల ముందుకెళ్లడంతో ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన మెజార్టీ సీట్లు కూటమికి వచ్చాయి. దీంతో ఎన్డీయే సర్కార్ ఏర్పడింది. కానీ ఇండియా కూటమి విమర్శల వెనుక అసలు కారణంపై రాజకీయ విశ్లేషకులు పలు రకాల విశ్లేషణలు చేస్తున్నారు.కాంగ్రెస్ ఆరోపిస్తున్నట్లు మోదీ ప్రభుత్వం మైనార్టీలో లేదు. టీడీపీ, జేడీయూతో పాటు మరికొన్ని ఎన్డీయే భాగస్వామ్యపక్షాల మద్దతుతో ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసింది. ఎన్డీయే భాగస్వామ్య పక్షాలు తమ మద్దతును ఉపసంహరించుకుంటే కేంద్రంలోని మోదీ ప్రభుత్వం కూలిపోవడానికి అవకాశం ఉంటుంది. కానీ ఎన్నికలకు ముందే పొత్తు పెట్టుకున్న కారణంగా ఎన్డీయే భాగస్వామ్య పక్షాలు ఇప్పటికిప్పుడు మద్దతు ఉపసంహరించుకునే అవకాశాలు లేవని రాజకీయ పండితులు విశ్లేషిస్తున్నారు. ఎన్డీయే కూటమిలో బీజేపీకి 240 మంది ఎంపీలు ఉన్నారు. ఇండియా కూటమిలో అతిపెద్ద పార్టీగా ఉన్న కాంగ్రెస్‌కు 99 మంది ఎంపీలు ఉండగా.. మహారాష్ట్రకు చెందిన కాంగ్రెస్ రెబల్ ఎంపీ ఒకరు ఆ పార్టీలో చేరడంతో కాంగ్రెస్ బలం వందకు చేరింది. అధికారం చేపట్టాలంటే కాంగ్రెస్‌కు మరో 172 మంది ఎంపీల బలం అవసరం. ఎన్డీయే కూటమిలో ఉన్న పార్టీల మద్దతు లేకుండా కాంగ్రెస్ అధికారం చేపట్టడం కష్టం. ఇండియా కూటమి అధికారంలోకి



రావాలంటే ఆ పార్టీలో ఇప్పుడున్న భాగస్వామ్య పక్షాలకు కలిపి 233 మంది ఎంపీల బలం ఉంది. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలంటే మరో 39 మంది ఎంపీల మద్దతు అవసరం. టీడీపీ, జేడీయూకు చెందిన ఎంపీల సంఖ్య కలిపినా ఇండియా కూటమి సంఖ్య 261కి చేరుతుంది. ఇంకా 12 మంది ఎంపీల మద్దతు అవసరం. అంటే సుమారు మరో మూడు నుంచి నాలుగు పార్టీలకు చెందిన మద్దతు ఇండియా కూటమికి అవసరం. ఇన్ని పార్టీల కలయికతో ప్రభుత్వం ఏర్పడినా ఎన్నిరోజులు పాలన కొనసాగిస్తుందనే విషయం అనుమానేమనంటున్నారు రాజకీయ పండితులు. ఈ క్రమంలో మోదీ ప్రభుత్వానికి ప్రస్తుతం వచ్చిన నష్టం ఏమి లేదని.. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వానికి అవసరమైన మెజార్టీ ఉందనే విషయాన్ని రాజకీయ విశ్లేషకులు స్పష్టం చేస్తున్నారు.మోదీ వరుసగా మూడోసారి ప్రధానమంత్రి బాధ్యతలు చేపట్టారు. మరో ఐదేళ్లు కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఉండే అవకవాశం ఉంది. దీంతో ఇండియా కూటమికి చెందిన కొందరు ఎంపీలను బీజేపీ ఆకర్షించే అవకాశం ఉందనే అనుమానంతోనే కాంగ్రెస్ నేతలు మోదీ ప్రభుత్వం త్వరలోనే కూలిపోతుందని.. మైనార్టీలో ఉందనే ప్రచారం చేస్తున్నారన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. కాంగ్రెస్ పార్టీతో పాటు ఇండియా కూటమిలోని పార్టీలు తమ ఎంపీలు పార్టీ మారకుండా ఉండేందుకు ఈ ప్రచారానికి కాంగ్రెస్ తెరలేపిందనే చర్చ నడుస్తోంది. తమ పార్టీలకు చెందిన పార్లమెంట్ సభ్యులు చేజారిపోకుండా ఉండేందుకు ఎన్డీయే ప్రభుత్వం ఎక్కువ కాలం ఉండదని.. ఇండియా కూటమి అధికారంలోకి వస్తుందనే ఆశ కల్పించడం ద్వారా పార్టీ నాయకులను కాపాడుకునేందుకు వేసిన ఎత్తుగడగా తెలుస్తోంది. కాంగ్రెస్ తన వ్యూహంతో ఎంపీలను కాపాడుకోగలదా లేదా అనేది భవిష్యత్తులో తేలనుంది.

## బహిరంగ మార్కెట్‌లో విద్యుత్ కొనుగోలుతో రూ.2 వేల కోట్లు అదనపు భారం

**జస్టిస్ నరసింహా రెడ్డి కమిషన్ కు వివరాలు అందించిన విద్యుత్ అధికారి రఘు**

**హైదరాబాద్ జూన్ 18**



బహిరంగ మార్కెట్‌లో విద్యుత్ కొనుగోలు చేయడంతో రూ.2 వేల కోట్లు అదనపు భారం తెలంగాణపై పడిందని విద్యుత్ అధికారి రఘు తెలిపారు. బిఆర్‌ఎకె భవన్‌లో భద్రాద్రి, యదాద్రి విద్యుత్ ప్లాంట్లు, ఛత్తీస్‌గఢ్ విద్యుత్ కొనుగోళ్లపై జస్టిస్ నరసింహా రెడ్డి కమిషన్ విచారణ జరుపుతోంది. కమిషన్‌కు విద్యుత్ అధికారి రఘు వివరాలు అందించారు. కమిషన్ కార్యాలయానికి టిజెఎస్ అధ్యక్షుడు కోదండరాం కూడా వచ్చారు. ఈ సందర్భంగా రఘు మాట్లాడారు. ఛత్తీస్‌గఢ్‌తో రాష్ట్ర ప్రభుత్వం ఎంఒయు చేసుకుందని, ఛత్తీస్‌గఢ్ డిస్కంలతో అప్పటి తెలంగాణ ప్రభుత్వం డిస్కంలు పిపిఎ చేసుకున్నాయని, ఛత్తీస్‌గఢ్‌తో చేసుకున్న పిపిఎలకు ఇంతవరకు ఆమోదం లభించలేదని రఘు పేర్కొన్నారు.భద్రాద్రి పవర్ ప్లాంట్‌ను నామినేషన్ పద్ధతిలో బిహెచ్‌ఎల్‌కు అప్పగించారని, కాంపిటేటివ్ బిడ్డింగ్ వెళ్తే ఆలస్యం అవుతుందని, నామినేషన్ పద్ధతిలో బిహెచ్‌ఇఎల్‌కు ఇచ్చారని, భద్రాద్రి పవర్‌ప్లాంట్‌లో ఇప్పటికే చాలా సమస్యలు వస్తున్నాయని, భద్రాద్రి పవర్ ప్లాంట్‌లో నాణ్యత లేని యంత్రాలు ఉపయోగించారని, భద్రాద్రి పవర్‌ప్లాంట్‌ను గోదావరి ఒడ్డున నిర్మించడంతో గోదావరి వరదలు వచ్చి ప్రతీసారి ప్లాంట్ మునిగిపోతుందన్నారు. సాంకేతిక పరమైన అంశాలు దృష్టిలో పెట్టుకోకుండా భద్రాద్రి పవర్ ప్లాంట్ పెట్టారన్నారు. బొగ్గు గనులకు 280 కిలో మీటర్ల దూరంలో యాదాద్రి పవర్ ప్లాంట్ పెట్టారని, బొగ్గు గనులకు దూరంగా పెట్టడంతో రవాణా ఛార్జీలు పెరుగుతాయన్నారు.

## ఛత్తీస్‌గఢ్ విద్యుత్ కొనుగోళ్లతో రాష్ట్ర ప్రభుత్వానికి రూ.6 వేల కోట్లకుపైగా నష్టం


**హైదరాబాద్ :** ఛత్తీస్‌గఢ్ విద్యుత్ కొనుగోళ్లతో రాష్ట్ర ప్రభుత్వానికి సుమారుగా రూ.6 వేల కోట్లకుపైగా నష్టం వాటిల్లింది. ఈ విద్యుత్ కొనుగోళ్లతో తెలంగాణ విద్యు త్ సంస్థలు అంచనాలకు మించి నష్టపోయాయని ప్రభుత్వం లెక్కలు పేర్కొంటున్నాయి. ఒ ప్పందం ప్రకారం ఒక్క యూనిట్ ధర రూ.3. 90 మాత్రమే అని గత ప్రభుత్వం చెబుతున్నప్పటికీ ఒక్కో యూనిట్‌కు రూ.5.64 ఖర్చయినట్టుగా ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంటుంది. ఈ విద్యుత్ కొనుగోళ్లతో రాష్ట్ర విద్యుత్ సంస్థలు మరింత అప్పులపాలయ్యాయని ప్ర భుత్వం తెలిపింది. ఛత్తీస్‌గడ్ నుంచి ఇప్పటివరకు మనం కొన్న విద్యుత్ 17,996 మిలియ న్ యూ నిట్లు కాగా, ఇప్పటివరకు చేసిన చె ల్లింపులు రూ.7,719 కోట్లు గా విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. ఛత్తీస్‌గడ్‌కు చెల్లించాల్సిన బకాయిలు రూ.1,081కోట్లు కాగా, ట్రా న్స్‌మిషన్ లైన్ ఛా ర్జీలు రూ.1362 కోట్లను కూ డా లెక్కిస్తే ఒక్కో యూనిట్ ఖర్చు రూ.5.64 ఖర్చయినట్టుగా అధికారులు తెలిపారు. ఈ లెక్కన గత ప్రభుత్వం చెప్పిన రేటు కంటే వ డ్డించిన ఛార్జీలతో దాదాపు రూ. 3,110 కోట్ల అదనపు భారం ప్రభుత్వంపై పడిందని విద్యు త్ శాఖ అధికారులు పేర్కొంటున్నారు. బకాయిల విషయంలోనూ రెండు రాష్ట్రాల మధ్య వివాదం ఇంకా తేలలేదు.కేవలం రూ.1, 081 కోట్ల బకాయిలున్నట్లు తెలంగాణ చెబుతుండ గా రూ.1, 715 కోట్లు బకాయిలున్నట్లు ఛత్తీస్ గఢ్ విద్యుత్ సంస్థలు లెక్క చూపుతున్నాయి. బకాయిల వివాదంపై ఛత్తీస్‌గఢ్ ఎలక్ట్రిసిటీ అప్పీలేట్ ట్రిబ్యునల్‌కు ఫిర్యాదు చేయడం విశేషం.ఛత్తీస్‌గఢ్ వి ద్యుత్ 2017 చివరినుంచి అందుబాటులోకి వచ్చింది. అప్పటి నుంచి కూడా అరకొరగానే విద్యుత్‌ను ఛత్తీస్‌గఢ్ సరఫరా చేస్తోం ది. ఎన్నడూ వెయ్యి మెగావాట్లు సాఫీగా చేయలేదని విద్యుత్ శాఖ అధికారులు పేర్కొంటున్నారు. అక్కడి నుంచి ఆశించిన సరఫరా తగ్గిపోవటంతో తెలంగాణ డిస్కంలు బహిరంగ మార్కెట్‌లో విద్యుత్‌ను కొనుగోలు చేయాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలోనే 2017 నుంచి 2022 వరకు రాష్ట్ర ప్రభుత్వంపై పడిన అదనపు భారం రూ.2,083 కోట్లుగా అధికారులు తెలిపారు.అయితే 2022 ఏప్రిల్ నుంచి ఛత్తీస్‌గఢ్ విద్యుత్‌ను సరఫరా నిలిపివేసింది. మరోవైపు ఛత్తీస్‌గడ్ నుంచి విద్యుత్‌ను తెచ్చుకునేందుకు పవర్ గ్రిడ్ కార్పొరేషన్ (పిజిసిఐఎల్) తో 1000 మెగావాట్ల విద్యుత్ స రఫరాకు కారిడార్ బుక్ చేసుకోవాల్సి వచ్చింది. ఈ కారిడార్ కూ డా విద్యుత్ సంస్థల కొంప ముంచింది.బుకింగ్ ఒప్పందం ప్రకారం విద్యుత్ తెచ్చుకున్నా తెచ్చుకోకపోయినా పిజిసిఐఎల్ కు సరఫరా ఛార్జీలు కట్టాల్సిందే. ఈ నేపథ్యంలోనే విద్యుత్‌ను వాడకున్నా కట్టిన అదనపు ఛార్జీలు రూ.638 కోట్లుగా తేలింది. దీనికి తోడు గత ప్రభుత్వం నిర్లక్షంతో కారిడార్ల బు కింగ్ తో అదనపు నష్టం వాటిల్లిందని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. కేవలం 1000 మెగావాట్ల కారిడార్ సరిపోతుండగా అనవసరంగా మరో 1000 మెగావాట్ల విద్యుత్ సరఫరాకు అడ్వాన్సుగా కారిడార్ బుక్ చేసింది. ఛత్తీస్‌గడ్ విద్యుత్ లభించే అవకాశం లేదని ఈ కారిడార్‌ను అర్ధాంతరంగా రద్దు చేసుకుం ది. ఈలోగా జరగాల్సినంత నష్టం జరిగింది. పరిహారం కింద రూ.261 కోట్లు కట్టాలని పిజిసిఐఎల్ డిస్కంలకు నోటీసులు జారీ చేసింది. అవగాహన లేకుండా చేసుకున్న కారిడార్ ఒప్పందం చేసుకోవటంతో ఈ సమస్య తలెత్తింది. ఈ విద్యుత్ కొనుగోళ్ల ఒప్పందానికి ఇప్పటివరకు తెలంగాణ ఈఆర్సీ ఆమోద ముద్ర వేయలేదు. ఈఆర్సీ ఆమోదం లేకుండా ఛత్తీస్‌గఢ్‌కు చెల్లించిన వేల కోట్ల రూపాయలను అడ్డదారి చెల్లింపులుగానే పరిగణించాలని విద్యుత్ శాఖ ఇంజనీర్లు, ఉన్నతాధికారులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## నైపుణ్యత పరీక్షలను ప్రారంభించిన ఆర్‌జి 3. జిఎం

**కమాన్ పూర్ (రామగిరి) :** రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని రాణి రుద్రమ స్టేడియంలో ఇ.పి. ఆపరేటర్ ట్రెయినీ డ్రైవింగ్ నైపుణ్యతా పరీక్షలను ఆర్.జీ-3 ఏరియా జనరల్ మేనేజర్ సుధాకర్ రావు మంగళవారం ప్రారంభించారు. ఇ.పి.ఆపరేటర్ ట్రెయినీ (కేటగిరీ-5) ఉద్యోగ నియామకాలకు సంబంధించి సింగరేణి సంస్థ అంతర్గత అభ్యర్థుల కోసం స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో నిర్వహిస్తున్న డ్రైవింగ్ నైపుణ్యతా పరీక్షలను ఆర్.జీ - 3 ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.సుధాకర రావు ప్రారంభించారు. అనంతరం పరీక్ష జరుగు విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో మూడు రోజుల పాటు అనగా 18 వ తేదీ నుండి 20 వ తేదీ వరకు రామగుండం-2, రామగుండం-3, అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ ఏరియాల అభ్యర్థులకు డ్రైవింగ్ నైపుణ్యతా ప్రాక్టికల్ పరీక్షలను అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తామని అన్నారు. అభ్యర్థులు పరీక్షలకు నిర్ధేశిత సమయంలో హాజరై తమ ప్రతిభను కనబరిచి అర్హత సాధించాలని ఆకాంక్షించారు. ఈ నైపుణ్యతా పరీక్షలలో అర్హత సాధించినవారు ఈ నెల 30వ తేదీన నిర్వహించే వ్రాత పరీక్షకు హాజరు కావాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ చైర్మన్, ఎస్వోటుజిఎం జి.రఘుపతి, కార్పొరేట్ పర్సనల్ డీజీఎం విలాస్ శ్రీనివాస్ పొద్దార్, ఇంచార్జ్ ఏరియా ఇంజనీర్ ఆర్.శ్రీనివాస్, డీజీఎం ఐ.ఈ కె.చంద్రశేఖర్, పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి, ఏరియా సెక్యూరిటీ అధికారి ఇ.లక్ష్మీనారాయణ, అధికారులు కే.మారుతి, గుర్రం శ్రీహరి, వి.సునీల్ ప్రసాద్, వేణుగోపాల్, రాజేశం, జి.వి.వి. సత్యనారాయణ, లింగమూర్తి, జనార్ధన్ తోపాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ‘నీట్’ వివాదంపై సుప్రీం కోర్టు సీరియస్

**న్యూఢిల్లీ జూన్ 18 :**



వైద్య విద్యా కోర్సు ప్రవేశాల కోసం నిర్వహించిన నీట్ [illegible] అవకతవకలు, పేపర్ లీకేజీ జరిగాయన్న వార్తలపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది.. ఎక్కడైనా 0.001 శాతం నిర్లక్ష్యం ఉన్నా%ొ% దానిని సకాలంలో పరిష్కరించాలని స్పష్టం చేసింది.“న్యాయంగా వ్యవహరించాలి. తప్పు జరిగితే అంగీకరించాలి. ఫలానా చర్యలు తీసుకున్నాం అని వివరించాలి. కనీసం అదైనా మీ పనితీరుపై విశ్వాసం కలిగిస్తుంది” అని సుప్రీంకోర్టు , జాతీయ పరీక్ష మండలి( ఎన్ టిఏ)కు తెలిపింది. వైద్య విద్య ప్రవేశ పరీక్షలకు విద్యార్థులు ఎంత కఠినంగా శ్రమిస్తారో మరచిపోకూడదని పేర్కొంది.ఈ ఏడాది మే నెలలో నిర్వహించిన ‘నీట్’ పరీక్షను రద్దు చేయాలని దాఖలైన పిటిషన్ పై న్యాయమూర్తులు విక్రమ్ నాథ్, ఎస్ విఎన్ భట్టీలతో కూడిన వెకేషన్ బెంచ్ మంగళవారం విచారణ జరిపింది. సకాలంలో ఎన్ టిఏ చర్యలు తీసుకుంటుందని ఆశిస్తున్నట్లు ధర్మాసనం తెలిపింది. తదుపరి విచారణను జులై 8కి వాయిదా వేసింది.

తెలుగు దినపత్రిక
# పీపుల్స్ మోటివేషన్
People's Motivation

బుధవారం । జూన్ । 19 । 2024

జనరల్ న్యూస్ 07

# హ్యాట్రిక్ విజయంతో మరోమారు ప్రధానిని చేశారు










- మీ ఆశలను వమ్ము చేయకుండా పనిచేస్తా
- గంగామాత దత్తతతీసుకోవడంతో మీలో ఒకడినయ్యా
- వారణాసిలో పర్యటించిన ప్రధాని మోడీ
- పిఎం కిసాన్ సమ్మాన్ నిధులు విడుదల
- 20వేల కోట్లు విడుదల చేసిన ప్రధాని మోడీ

**వారణాసి,జూన్18(పీపుల్స్ మోటివేషన్):**

గంగా మాత తనను దత్తత తీసుకుందని, అందుకే తాను వారణాసివాసుల్లో ఒకరినయ్యానని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. కాశీ ప్రజలు తనను ఎంపీగా ఎన్నుకోవడమే కాకుండా వరుసగా మూడోసారి ప్రధానిని చేశారని అన్నారు. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వం వరుసగా మూడోసారి అధికారంలోకి రావడం ప్రజాస్వామ్య దేశాల్లో మాత్రమే సాధ్యమన్నారు. 60 ఏళ్ల క్రితం ఇది జరిగిందని, అప్పటి నుంచి ఏ ప్రభుత్వం కూడా ఇప్పుడు సాధించిన హ్యాట్రిక్ సాధించలేదని చెప్పారు. ఎప్పటిలాగే ప్రజల కలలు, ఆంక్షాలను పండిచేందుకు తాను రేయింబవళ్లు పనిచేస్తానని చెప్పారు. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో వరుసగా మూడోసారి వారణాసి ఎంపీగా మోదీ గెలిచిన తర్వాత తన నియోజకవర్గంలో మంగళవారంనాడు తొలిసారి పర్యటించారు. పీఎం-కిసాన్ పథకం కింద 17వ విడతగా రూ.20,000 కోట్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధానమంత్రి మాట్లాడుతూ, వికసత్ భారత్‌కు రైతులు, యువత, మహిళా శక్తి, పేదలు నాలుగు కీలక స్తంభాలని, తాను ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే రైతులు, పేదలకు సంబంధించిన అంశంపైనే తొలి నిర్ణయం తీసుకున్నానని చెప్పారు. ఇటీవల ముగిసిన లోక్‌సభ ఎన్నికలను ప్రధాని ప్రశంసిస్తూ, 60 ఏళ్లలో ఒక ప్రభుత్వం వరుసగా మూడోసారి అధికారంలో రావడం ఇదే మొదటిసారని చెప్పారు. ఎన్నికల్లో 31 కోట్ల మంది మహిళా ఓటర్లు పాల్గొన్నారు, ప్రపంచం లోనే అత్యధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్న రికార్డు ఇదని చెప్పారు. ఈ సంఖ్య దాదాపు అమెరికా జనాభాతో సమానమని అన్నారు. భారత ప్రజాజ్వామ్యం పటిష్టత యావత్ ప్రపంచాన్ని ఆకర్షిస్తోందని తెలిపారు. ప్రజాస్వామ్య పండుగను విజయవంతం చేసిన వారణాసి ప్రజలకు పేరుపేరునా ధన్యవాదాలు చెప్పారు. ఈ ఎన్నికల్లో ప్రజలు ఆసాధరణ తీర్పునిచ్చారని కొనియాడారు. ప్రపంచంలోనే భారతదేశం మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలబడేందుకు వ్యవసాయ వ్యవస్థ పాత్ర చాలా కీలకమని మోదీ అన్నారు. సదుద్దేశం, పట్టుదల, రైతుల సంక్షేమానికి పాటుపడటం ద్వారా ఇది సుసాధ్యమని చెప్పారు. గ్లోబల్ మార్కెట్‌ను కూడా దృష్టిలో ఉంచుకోవాలని, వ్యవసాయ ఎగుమతుల్లో ఎదురులేని స్థాయికి చేరుకోవాలని అన్నారు. ప్యాకేజీ ఫుడ్ గ్లోబల్ మార్కెట్‌లో ఇండియాను తిరుగులేని స్థాయికి తీసుకువెళ్లాలని, ప్రపంచంలో ప్రతి డైనింగ్ టేబుల్ వద్దకు మన భారతీయ ఫుడ్ ప్రొడక్ట్‌ను తీసుకువెళ్లాలన్నదే తన కల అని చెప్పారు. రైతులకు వ్యవసాయంలో పెట్టుబడి సాయం అందించే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 'పీఎం-కిసాన్ సమ్మాన్‌నిధి' 17వ విడత నిధులను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వారణాసిలో మంగళవారం నిర్వహించిన 'పీఎం కిసాన్ సమ్మాన్ సమ్మేళన్' కార్యక్రమంలో విడుదల చేశారు. దీంతో దాదాపు 9.26 కోట్ల మంది రైతుల ఖాతాల్లో రూ.2వేలు చొప్పున రూ.20 వేల కోట్లు జమ కానున్నాయి. లోక్‌సభ ఎన్నికల్లో విజయం, ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం వారణాసిలో మోదీ పర్యటించడం ఇదే తొలిసారి. నరేంద్ర మోదీ ఈనెల 9వ తేదీన వరుసగా మూడోసారి ప్రధానిగా ప్రమాణస్వీకారం చేసిన విషయం తెలిసిందే. ఆ మరుసటి రోజు పీఎంవో కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించిన ఆయన.. 'పీఎం కిసాన్' 17వ వాయిదా చెల్లింపు దస్త్రంపైనే తొలి సంతకం చేశారు. కేంద్ర ప్రభుత్వం 2018 నుంచి ఈ పథకం అమలు చేస్తోంది. దీనికింద అర్హులైన రైతులకు ఏటా మూడు విడతల్లో రూ.2వేలు చొప్పున మొత్తం రూ.6 వేలు పెట్టుబడి సాయంగా ఇస్తోంది.

## జగనన్న పథకాల పేర్లు మార్పు

- మంత్రి డోలా వీరాంజనేయులు స్వామి ఆదేశాలు

**అమరావతి,జూన్18(పీపుల్స్ మోటివేషన్):**

2019 ఎన్నికల్లో గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన తర్వాత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అప్పటి వరకూ ఉన్న సంక్షేమ పథకాల పేర్లన్నీ మార్చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో పథకాలన్నింటికీ జగనన్న, వైఎస్సార్ పేర్లతో అమలు చేయడం జరిగింది. ఇప్పుడు కూటమి ప్రభుత్వం రాకతో 2014 నుంచి 2019 వరకూ ఉన్న కొన్ని పథకాల పేర్లు కంటిన్యూ చేసి మరికొన్నింటికీ మార్పులు, చేర్పులు చేసింది. సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి డోలా వీరాంజనేయులు స్వామి ఆదేశాల మేరకు ఉన్నతాధికారులు పేర్లు మారుస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. మార్పులు.. చేర్పులు ఇలా.. ఉన్నాయి. జగనన్న విద్యా, వసతి దీవెనల పథకాలకి పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్‌గా పేరు మార్పు చేశారు. జగనన్న విదేశీ విద్యా దీవెనను అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధిగా పేరు మార్పు చేశారు. వైఎస్సార్ కళ్యాణ మస్తు పేరును చంద్రన్న పెళ్లి కానుకగా పునరుద్దరించారు. వైఎస్సార్ విద్యోన్నతి పథకానికి ఎన్టీఆర్ విద్యోన్నతిగా పేరు మార్చారు. జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రొత్సాహకానికి సివిల్ సర్వీసెస్ పరీక్షల ప్రొత్సాహకాలుగా పథకం అమలుగా చేశారు.

## గంజాయి నిర్మూలనకు వందరోజుల ప్రణాళిక

- హోంమంత్రి అనిత ఆదేశాలతో విశాఖ పోలీసుల ప్రకటన

**విశాఖపట్నం,జూన్18(పీపుల్స్ మోటివేషన్):**




గంజాయి నిర్మూలనకు విశాఖ పోలీస్ అధికారులు వంద రోజుల ప్రణాళిక సిద్ధం చేశారు. ఏపీ హోమ్ మినిస్టర్ వంగలపూడి అనిత ఆదేశాలతో, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా ఉత్తర్వుల తో విశాఖ జిల్లా పోలీసులు గంజాయి రవాణాపై అలెర్ట్ అయ్యారు. గంజాయి, మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపుతామని విశాఖ వెస్ట్ జోన్ డీసీపీ మోకా సత్తిబాబు హెచ్చరించారు. విశాఖ డీసీపీ కార్యాలయంలో మోకా సత్తిబాబు మంగళవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ.. ఇక నుండి జిల్లా వ్యాప్తంగా డ్రగ్స్ పై తనిఖీలు నిర్వహించి, మాదక రహిత కేంద్రంగా విశాఖ జిల్లాను ఉంచుతామని ఉద్ఘాటించారు. 24 గంటలు పెందుర్తి సరిపిల్లి వద్ద చెక్ పోస్ట్ ఏర్పాటు చేస్తామని అన్నారు. కళాశాలలో తనిఖీలు నిర్వహించి, అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తామని చెప్పారు. విద్యార్థులకు మానసిక వైద్యులతో, తరగతులు నిర్వహిస్తామని అన్నారు. గతంలో కూరగాయల మాటన గంజాయి తరలింపును దృష్టిలో పెట్టుకొని ట్రాన్స్‌ఫోర్ట్ వాహనాలపై ప్రత్యేక దృష్టి పెడతామని తెలిపారు.గరంలో ప్రతి పోలీసు స్టేషన్ పరిధిలో 5 నుంచి 10 ప్రాంతాల్లో నిఘా ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఈ డ్రగ్స్ మాఫియాను 100 రోజుల్లో గంజాయి వినియోగాన్ని అరికట్టడమే లక్ష్యంగా పనిచేస్తామని అన్నారు. గంజాయి వినియోగంపై ఎవరైనా సమాచారం ఇస్తే, వారి వివరాలను గోప్యంగా ఉంచడంతో పాటు, పోలీసు శాఖ నుంచి వారికి పారితోషికం ఇస్తామని విశాఖ వెస్ట్ జోన్ డీసీపీ మోకా సత్తిబాబు పేర్కొన్నారు.

## స్మార్ట్ సిటీ పనుల్లో అవకతవకలు

**ఎవరినీ వదిలేది లేదన్న మంత్రి పొన్నం**
**కరీంనగర్ మున్సిపాలిటీ పై సమీక్షా సమావేశం**

**కరీంనగర్,జూన్18(పీపుల్స్ మోటివేషన్):**


బీఆర్ఎస్ నేతలపై మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వ పెద్దలు కరీంనగర్ అభివృద్ధిని విస్మరించారని విమర్శించారు. ఇక్కడ కేబుల్ బ్రిడ్జి ఎందుకు నిర్మించారో అందరికీ తెలుసు అని వివరించారు. లండన్ అందాలని ఆగం చేశారని విరుచుకుపడ్డారు. స్మార్ట్ సిటీ పనుల్లో అవకతవకలు జరిగాయని గుర్తుచేశారు. జంక్షన్ల పేరుతో అంచనాలు పెంచారని వివరించారు. గతంలో జరిగిన తప్పుల గురించి ఆరా తీస్తున్నామని వెల్లడించారు. విజిలెన్స్ విచారణ జరుగుతోందని.. నివేదిక వచ్చిన వెంటనే చర్యలు తీసుకుంటామని తేల్చిచెప్పారు. స్మార్ట్ సిటీ పనుల్లో అవినీతి చేసిన ఎవరిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని మంత్రి పొన్నం ప్రభాకర్ మరోసారి హెచ్చరించారు. తమ ప్రభుత్వం తీసుకునే చర్యలతో మరొకరు తప్పు చేయాలంటేనే భయపడే పరిస్థితి వస్తుందని వివరించారు. కరీంనగర్ అభివృద్ధి తమకు ముఖ్యం అని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. డెవపల్ మెంట్ విషయంలో రాజకీయాలకు తావులేదని తేల్చి చెప్పారు. కరీంనగర్ మున్సిపాలిటీ పై సమీక్షా సమావేశం జరిగింది.. జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ లను నివేదిక తెప్పించుకోవాలని కోరడం జరిగింది.. ఇంజనీరింగ్ విభాగం ,సిఎం అసురెన్స్ ద్వారా 80 పనుల్లో జరిగినటువంటి పనులకు సంబంధించినవి ,ఇంకా ప్రారంభం కానీ పనులు ఒకటే పని కింద 37 కోట్ల ప్రతిపాదన చేసినటువంటి పనుల పై క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనులపై ఎగ్జ్యూటివ్ ఇంజనీర్ స్థాయి నుండి ఆబ్జర్వ్ చేయాలని చెప్పడం జరిగింది.. స్మార్ట్ సిటీ లో భాగంగా అనేక అంశాలు ఉన్నాయి..పట్టణంలో 22 వ్లై÷ హాట్ స్పాట్ లు ఉన్నాయి అవి ప్రజలకు తెలిసేల్ చేయాలన్నారు. టెక్నాలజీ కాంపోనెంట్ కింద 98 కోట్లతో కమాండ్ కంట్రోల్ నుండి 700 సీసీ కెమెరాలు పెట్టడం ,ఆడియోసౌండ్ సిస్టం , టెలివిజన్ ప్రసంటేశన్ ,సెన్సిటివ్ ప్రాంతాల్లో అలారం లాంటి ఏర్పాటు కోసం కేటాయించడం జరిగింది.. సాంకేతికంగా భవిష్యత్ లో ప్రజలు ఉపగించుకునే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ఎవరైనా పేదల భూమిని ఆక్రమించి ఉంటే స్వేచ్ఛగా పిర్యాదు చేసుకోవచ్చు అని చెప్పాం.. ఇది ప్రజాస్వామిక ప్రభుత్వం అక్రమ దారులు ఎవరున్నా చర్యలు ఉంటాయి .అందులో రాజకీయ జోక్యం ఉండకుండా వాతావరణం క్రియేట్ చేశాం..దాని ఫలితాలు కూడా చూశాం..ప్రభుత్వ స్థలాల్లో ఆక్రమించుకొని అనధికారిక అధికారిక దుర్వినియోగం ద్వారా పర్మిషన్ తీసుకుని భవనాలు నిర్మించిన వారి వివరాలు తీసుకోవాలని చెప్పాం.. రెవెన్యూ శాఖ తరుపున ఆర్డీవో గారు ప్రభుత్వ భూముల్లో భవనాలు నిర్మించిన వారి వివరాలు తీసుకోవాలని చెప్పాం..సాంకేతికపరమైన భూమి ప్రభుత్వం అని చెప్పేలా సర్టిఫికెట్ తీసుకొని తరువాత చర్యలు తీసుకోవాలి..అనుమతులు లేని భవన నిర్మాణాల పై సమగ్ర విచారణ చేయాలని ప్రభుత్వం తరుపున జిల్లా యంత్రాంగానికి ఆదేశాలు.. ఇచ్చారు. శానిటేషన్ లో వెహికిల్ మేనేజ్మెంట్ సిస్టమ్ తదితర అంశాల పై చర్చించడం జరిగింది.. జిల్లా కలెక్టర్ వచ్చే వారం నుండి ప్రతి వారం ఒక విభాగం పై సమీక్ష జరపాలని కోరడం జరిగింది..మున్సిపల్ పనుల్లో పని చేసిన వారు ప్రాధాన్యత ప్రకారం బిల్లులు చెల్లించేలా ఫస్ట్ కం ఫస్ట్ రికార్డు ప్రకారం బిల్లులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఒక పద్ధతి ప్రకారం బిల్లులు కేటాయింపు జరుగుతుంది.. నిరంతంగా టాస్క్ ఫోర్స్ సిస్టం ని ఏర్పాటు చేసుకొని మున్సిపల్ కి సంబంధించి ప్రజల గ్రీవెన్స్, స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ ఎవరైనా మున్సిపల్ సమస్యలను పరిష్కారం చేసుకునేలా ఉండాలని మంత్రి పొన్నం సూచించారు. వడ్డీలేని రుణాలు 1700 సంఘాలకు ఆన్‌లైన్ లో ట్రాన్సఫర్ చేయబడ్డాయి.. పట్టణంలో మహిళా శక్తిని బలోపేతం చేస్తాం..భవిష్యత్ లో కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. మానేరు రివర్ ఫ్రంట్ పేజ్ 1 లో 72 శాతం పనులు పూర్తయ్యాయి.. ఫేజ్ 2 పనులో డ్రైనేజీ సిస్టం ఇంక్లూడ్ చేయడం జరిగింది త్వరగా ప్రారంభించాలి..టూరిజం ప్రాజెక్ట్ ద్వారా అభివృద్ధి చేయాలి.గతంలో 100 కోట్లు నిధులు విడుదల చేశారు.. 30 కోట్లు నిధులు మాత్రమే శాంక్షన్ అయ్యాయి. 5 కోట్లు ఖర్చు అయ్యాయని నివేదిక ఇచ్చారు.. త్వరగా ఆ ప్రాజెక్ట్ పూర్తి చేసేలా ముందుకు తీసుకుపోతున్నాం..స్మార్ట్ సిటీ లో భాగంగా ఇందిరా చౌక్ లో కోటి 30 లక్షల బిల్లు ఉంటే 50 లక్షలు అదనంగా ఖర్చు చేశామన్నారు.. అధికారికంగా అనుమతులు తీసుకొని నిర్మించబడ్డ వాటిపై విజిలెన్స్ ఎంక్వరి జరుగుతుంది.. త్వరలోనే అడిషనల్ కలెక్టర్ నేతృత్వంలో విజిలెన్స్ ఎంక్వైరీ జరుగుతుంది..తప్పుల దొర్లుతున్న వద్ద చర్యలు తీసుకుంటామని మంత్రి అన్నారు. గతంలో పట్టణంలో పోలిసులు ,రెవెన్యూ ,మున్సిపల్ ఫ్రీ సిగ్నల్ లాగ ఉండాలని అనుకున్నాం తరువాత సిగ్నల్ లు ఏర్పాటు చేశారు . అయినప్పటికీ 6 ప్రాంతాల్లో మాత్రమే సిగ్నల్ నడుస్తున్నాయి.. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ తో పాటు ఇతర కార్పోరేషన్ లలో ఓ విధాన పరమైన నిర్ణయం తీసుకోవడం జరిగింది.. మున్సిపల్ పరిణితి ,పని విధానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తము. పట్టణంలో ఏ తప్పు జరిగిన పై వాళ్ల దృష్టికి తీసుకురండి..ఇంజనీరింగ్ ,టౌన్ ఎ÷-లానింగ్, శానిటేషన్ ,డ్రింకింగ్ , మహిళా సంఘాల బలోపేతం ,రెవెన్యూ లో ఆదాయం తక్కువ అవుతుంది ఖర్చు ఎక్కువ అవుతుంది.. పెద్ద పెద్ద సంస్థల నుండి వ్యవస్థల నుండి రావాల్సిన పన్నులు వసూలు చేయాలని కోరారు. చాలా కాలంగా పని చేస్తున్న వారందరిపై ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతాము..తప్పు చేసిన అధికారులపై చర్యలు తప్పవు.. విజిలెన్స్ విచారణ జరుగుతుంది.. సిఎం అస్యూరెన్స్ కింద 132కోట్లు శాంక్షన్ అయ్యాయి.. 60 కోట్ల పనులు పూర్తయ్యాయి..కొన్ని పెండింగ్ ఉన్నాయి .ప్రభుత్వాలు మారగానే పద్ధతులు మారవు..గతం కన్నా ఎక్కువ నిధులే తీసుకొస్తాం..కేబుల్ బ్రిడ్జి ఎందుకు వచ్చిందో ఎన్ని వాహనాలు ప్రయాణం చేస్తున్నాయో మీకు తెలుసు..అర్బన్ ట్రాఫిక్ విధానంపై సమీక్షా చేస్తాం..రాబోయే వర్షాకాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలు పై చర్యలు చేపడతాం..హాస్పటల్ మిద త్వరలోనే రివ్యూ ఉంది..వర్ష కాలం వస్తుండడంతో సీజనల్ వ్యాధులు రాకుండా చర్యలు తీసుకోవాలి..మున్సిపల్ గౌరవం పెరగడానికి ఎవరు ఎలాంటి సలహాలు అయినా ఇవ్వచ్చని మంత్రి అన్నారు. కలెక్టర్ తదితర అధికారులు సమీక్షలో పాల్గొన్నారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# ఫేక్ అకౌంట్లతో జాగ్రత్త

హెచ్చరించిన జాన్వీ కపూర్

బాలీవుడ్ బ్యూటీ జాన్వీకపూర్ ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ ఫొటోలు, సినిమాల విశేషాలు పంచుకుంటారు. తాజాగా ఆమె పేరుతో ఉన్న ఓ ఎక్స్ అకౌంట్‌లో అసభ్యకరమైన పోస్ట్‌లు దర్శనమిచ్చాయి. దీంతో ఈ ఖాతాలపై టీమ్ క్లారిటీ ఇచ్చింది. 'డిజిటల్ ప్రపంచంలో ఎవరి పేరుతోనైనా అకౌంట్ క్రియేట్ చేయడం సులభంగా మారింది. జాన్వీకపూర్‌కు అధికారిక ఎక్స్ (ట్విటర్) ఖాతా లేదని మరోసారి స్పష్టం చేస్తున్నాం. దయచేసి ఈ ఫేక్ అకౌంట్‌లను ప్రోత్సహించకండి. వాటిని ఫాలో కావొద్దు. వీటిలో పోస్ట్ చేసే సమాచారాన్ని నమ్మొద్దు. మీ అందరి సహకారానికి ధన్యవాదాలు' అని అప్రమత్తంగా ఉండాలని టీమ్ కోరింది. ఆమె పేరుతో ఎక్స్‌లో ఉన్న నకిలీ ఖాతాల వివరాలను పేర్కొంది. జాన్వీ ఫ్యాన్స్‌తో టచ్‌లో ఉండడం కోసం కేవలం ఇన్‌స్టానే వాడతారని టీమ్ పేర్కొంది. ప్రస్తుతం ఈ బ్యూటీకి ఇన్‌స్టాలో 24 మిలియన్ల మందికి పైగా ఫాలోవర్స్ ఉన్నారు. ఇటీవల 'మిస్టర్ అండ్ మిసెస్ మహి' ప్రమోషన్స్‌లో జాన్వీ మాట్లాడుతూ.. సోషల్ మీడియా అంటే తనకు భయమని తెలిపారు. ప్రముఖ సోషల్ మీడియా వెబ్‌సైట్ రెడిట్ ను తనకంటే తన చెల్లి ఖుషీనే ఎక్కువగా వాడుతుందని చెప్పారు. ఇందులో విశేషాలు చెల్లిని అడిగి తెలుసుకుంటానని ఆమె వెల్లడించారు. ఇటీవలే ఈ చిత్రంతో విజయాన్ని అందుకున్న ఈ బ్యూటీ ప్రస్తుతం తెలుగులో రెండు సినిమాలతో బిజీగా ఉన్నారు. ఎన్టీఆర్, రామ్‌చరణ్ సరసన నటిస్తున్నారు.






## కుటుంబకథా చిత్రాలే ఇష్టం: కియారా

కుటుంబంతో కలిసి చూసే సినిమాల్లో నటించడమే నా లక్ష్యం అని అంటోంది బాలీవుడ్ భామ కియారా అడ్వాణీ. 'ఫగ్లీ'తో బాలీవుడ్‌లోకి అడుగు పెట్టిన ఈ అందాల తార.. తన నటనతో తెలుగు ప్రేక్షకులనూ మెప్పించింది. త్వరలో 'గేమ్‌ఛేంజర్'తో రావడానికి సిద్ధమవుతున్న కియార.. హిందీ పరిశ్రమలో పదేళ్లు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా తన అనుభవాలను పంచుకుంటూ ఇన్‌స్టా వేదికగా ఓ పోస్ట్ పెట్టింది. 'నటిగా ఎదగాలనే లక్ష్యంతో నాకు 21ఏళ్లు ఉన్నప్పుడు సినీ కెరీర్‌ను ప్రారంభించాను. అప్పుడు నేనేం చేస్తున్నానో.. ప్రేక్షకులకు ఎలా దగ్గరవ్వాలో కూడా తెలియదు. ఎలాంటి సినిమాలు ఎంచుకోవాలో అవగాహన లేదు. కానీ నా పదేళ్ల ప్రయాణంలో జీవితంలో ఎలా పైకి ఎదగాలో నేర్చుకున్నాను. పాత్రలు, కథల ఎంపికలో మార్పులు చేస్తూ.. కుటుంబంతో కలిసి చూసేలా సినిమాలు తీయాలని నిర్ణయించు కున్నాను. ఇప్పుడిదే నా లక్ష్యం. ఈ ప్రయాణంలో ఎన్నో మరువలేని జ్ఞాపకాలను పోగుచేసుకున్నాను. ఇప్పటికీ రోజూ కొత్తగానే అనిపిస్తుంటుంది. ప్రేమ, కలలు, చిరునవ్వులు, కన్నీళ్లు.. ఇలా ఎన్నో అనుభవాలను ఎదుర్కొన్నాను. నా లక్ష్యాన్ని సాధించడానికి సహకరించిన దర్శకులకు, సహనటులకు, అభిమానులకు కృతజ్ఞతలు' అని చెప్పుకొచ్చింది కియార.

## మిస్టర్ బచ్చన్‌గా అలరించనున్న రవితేజ

'మిస్టర్ బచ్చన్'గా సినీప్రియుల్ని పలకరించనున్నారు రవితేజ. ఆయన హీరోగా నటిస్తున్న ఈ సినిమాని హరీశ్ శంకర్ తెరకెక్కిస్తున్నారు. టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. భాగ్యశ్రీ బోర్సే కథానాయిక. జగపతిబాబు ప్రతినాయక పాత్ర పోషిస్తున్నారు. సోమవారం ఈ చిత్రం నుంచి షో రీల్ పేరుతో ఓ వీడియో గ్లింప్స్ విడుదల చేశారు. దాదాపు నిమిషం నిడివి ఉన్న ఈ ప్రచార చిత్రంలో ఒక్క డైలాగ్ లేకున్నా.. రవితేజ ఆద్యంతం మాస్ యాక్షన్ హంగామాతో అలరించారు. ఆయన ఇందులో నిజాయతీ గల ఆదాయపన్ను అధికారిగా కనిపించనున్నట్లు అర్థమవుతోంది. తను ఓ రాజకీయ నాయకుడి ఇంటికి రైడ్‌కు వెళ్లాక ఏం జరిగిందనే ఆసక్తికర అంశంతో ఈ సినిమా రూపొందించినట్లు తెలుస్తోంది. ఆఖర్లో అమితాబ్ కటౌట్ ముందు ఆయన్ని అనుకరిస్తూ రవితేజ కనిపించిన తీరు ఆకర్షణగా నిలిచింది. ప్రస్తుతం నిర్మాణానంతర పనులు ముగింపు దశలో ఉన్నాయి. త్వరలోనే విడుదల తేదీ ప్రకటించనున్నారు. ఈ సినిమాకి సంగీతం: మిక్కీ జె.మేయర్, ఛాయాగ్రహణం: అయనంక బోస్.




## దేవరలో ఆసక్తికర యాక్షన్ సీన్స్

'దేవర'గా థియేటర్లలో యాక్షన్ హంగామా చూపించనున్నారు ఎన్టీఆర్. ఆయన కథానాయకుడిగా నటిస్తున్న ఈ పాన్ ఇండియా చిత్రాన్ని కొరటాల శివ తెరకెక్కిస్తున్నారు. ఎన్టీఆర్ ఆర్ట్స్, యువసుధ ఆర్ట్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. జాన్వీ కపూర్ కథానాయిక. సైఫ్ అలీఖాన్ ప్రతినాయకుడిగా నటిస్తున్నారు. ముగింపు దశలో ఉన్న ఈ సినిమాకు సంబంధించిన ఓ ఆసక్తికర అప్‌డేట్‌ను ఛాయాగ్రాహకుడు రత్నవేలు సామాజిక మాధ్యమాల వేదికగా పంచుకున్నారు. ఎన్టీఆర్, సైఫ్‌లపై గోవా అడవుల్లో ఓ ఆసక్తికర యాక్షన్ సీక్వెన్స్‌ను పూర్తి చేసినట్లు తెలిపారు. దీనికి స్టంట్ మాస్టర్ పీటర్ హెయిన్స్ నేతృత్వం వహించారు. భారీ వర్షాలతో ప్రతికూల వాతావరణం ఉన్నప్పటికీ తారక్, సైఫ్‌లతో పాటు మిగిలిన చిత్ర బృందం సహకారంతో్గ ÷ట్‌ను పూర్తి చేసినట్లు వెల్లడించారు. ప్రస్తుతం తదుపరి షెడ్యూల్ థాయ్‌లాండ్‌లోని కాబ్రీ దీవుల్లో ప్రారంభించేందుకు చిత్ర బృందం సిద్ధమవుతోంది. ఇందులో భాగంగా అక్కడ ఎన్టీఆర్, జాన్వీలపై ఓ రొమాంటిక్ గీతాన్ని చిత్రీకరించనున్నారు. దీనికోసం వాళ్లిద్దరూ ఇప్పటికే అక్కడికి పయనమయ్యారు. మాస్ యాక్షన్ థ్రిల్లర్‌గా ముస్తాబవుతోన్న ఈ సినిమా రెండు భాగాలుగా ప్రేక్షకుల ముందుకు రానుండగా.. తొలి భాగం 'దేవర: పార్ట్ 1' పేరుతో సెప్టెంబరు 27న విడుదల కానుంది. దీనికి అనిరుధ్ సంగీతమందిస్తున్నారు.

Printed, Published and Owned by M.RAMESH, H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh State, and Printing at PSR Printers, No.87-569, Beside, Chenchureddy Apartment, Madhava nagar,Kurnool - 518002 District, Andhrapradesh, Published from H.No. H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh, Editor : M.RAMESH, Mob : 8008622746,E-mail : peoplesmotivation22@gmail.com